

ఉదయం

304600

విజయవాడ
శనివారం
7—10—1974
THE ANDHRA PATRIKA
Regd. H / VJ. NO. 49

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం : 61
సంచిక : 184
పుటలు : 4
వెల : 25 పైసలు



షెడ్యూల్ కులాల విద్యార్థులకు హాస్టలు వసతులు మూడురెట్లు పెంపుదల

వీణ్ని స్కూల్లో చేర్పించి సంవత్సరం అయింది ఒక్క రోజు వెళ్తే ఒట్టు, వెళ్లమంటే ఈ ఏడుపూనూ నాన్నా!

"వాడు ఏదన్నా ఉద్యమంలో చేరాడేమో!"

హైదరాబాదు, అక్టోబరు 6 : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం షెడ్యూల్ కులాల విద్యార్థులకు హాస్టల్ వసతులను పెంచడానికిగాను, హాస్టళ్ల సంఖ్యను 62 నుంచి 222 వరకు ఈ ఏడాది పెంచడానికి నిర్ణయించింది. ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడిక్కడ విలేకరులకు చెప్పారు.

షెడ్యూల్ కులాల విద్యార్థులకు హాస్టలు వసతి 5000 నుంచి 16000 సీట్లకు పెంచడం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా దూర ప్రాంతాలకు కూడా ఈ సదుపాయాన్ని అందుబాటులో చేయడం జరుగుతుందన్నారు.

"విస్తరణ—పునర్నిర్మాణ" కార్యక్రమంగా దీనిని గురించి ముఖ్యమంత్రి వివరిస్తూ తాలూకా స్థాయిలో ఒక బాలుర హాస్టలు, జిల్లాస్థాయిలో ఒక బాలికల హాస్టలు ప్రారంభించగలరన్నారు. ఈ విధంగా 160 తాలూకాలలోను, 21 జిల్లా కేంద్రాలలోను, షెడ్యూల్ కులాల విద్యార్థులకు హాస్టల్సు ఏర్పడగలవన్నారు.

ఈ కార్యక్రమం కింద, సాలుసరి ఖర్చు రు. 86 లక్షల నుంచి రు. 168 లక్షలకు పెరుగుతుందని అయన అన్నారు.

ప్రతి హాస్టలులోను మామూలుగా 50 మంది వుంటారు. అవసరాన్ని బట్టి ఈ సంఖ్యను పెంచడానికి కూడా అవకాశం వుంటుందన్నారు. 30 మంది ఈ తరగతి విద్యార్థులు పి. బి. కోర్సులు, వృత్తి విద్యలు అభ్యసించేవారు వున్నప్పుడు విడిగా వారికి హాస్టల్సు ఏర్పాటు చేసే అవకాశాలు కూడా కలవన్నారు. (పి. టి. ఐ.)

—:o:—

లాల్ బహదూర్ రక్త పరీక్ష నివేదిక: సి.ఐ.ఎ. అపహరించినట్టు వెల్లడి

న్యూఢిల్లీ, అక్టోబరు 6 : 1965 లో అస్సోట్ ప్రధానికి సంబంధించిన పత్రాలకోసం సి. ఐ. ఎ. (అమెరికా గూడచారి సంస్థ) వారు లాల్‌బహదూర్‌శాస్త్రి రక్త పరీక్షకు సంబంధించిన వివరాలుగల "ఒక అనుపత్రి నివేదికను అపహరించారని న్యూఢిల్లీకి చెందిన రాజకీయ వ్యాఖ్యాత టి. వి. కుప్పుస్వామి తాను వ్రాసిన ఒక పుస్తకంలో ఆరోపించారు. "మిత్రులు కాని మిత్రులు భారత్ అమెరికా" అన్న ఈ గ్రంథం రేపు విడుదల కానున్నది. ఈ పుస్తక రచనకు తాను శ్రీయుతులు స్వరన్‌సింగ్, దినేష్‌సింగ్ డి. పి. ధర్, ఎ. కె. కృష్ణమీనన్‌లను ఇంటర్వ్యూ చేసినట్టు ఈ గ్రంథ రచయిత చెప్పారు.

అయిజీ సి. ఐ. ఎ. ను గురించి పైన చేసిన ఆరోపణకి ఒక అజ్ఞాత వ్యక్తి చెప్పిన విషయం ఆధారమని ఆ రచయిత అన్నారు.

బంగ్లాదేశ్ సంక్షోభం సందర్భంలో పాకిస్తాన్ వైపుకు నిక్సన్ మొగ్గడానికి, "వ్యక్తిగతమైన స్పర్ధ" పోషకంగా కారణమని ఈ పుస్తకంలో చెప్పబడింది. 1953 లో

మిగతా 3 వ పేజీలో

బీహార్ నాయకత్వం మార్పే యోచన లేదు: కాంగ్రెస్ అధ్యక్షుని పునరుద్ఘాటన

న్యూఢిల్లీ, అక్టోబరు 6 : బీహార్ తాను సభా కాంగ్రెసుపార్టీ నాయకత్వాన్ని మార్చాలని పార్టీ అధిష్టానవర్గం ప్రస్తుతానికి భావించడం లేదని కాంగ్రెసు అధ్యక్షుడు డా. ఎన్ డి శర్మ నేడు పునరుద్ఘాటించారు.

డా శర్మ పాట్నా నుంచి నేడు ఇక్కడకు తిరిగివచ్చిన అంతరం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ బీహారులో జరుగుతున్నది ప్రజా ఉద్యమం ఎంతమాత్రం కాదని అన్నారు

ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ నిర్దిష్టమైన అవినీతి ఆరోపణలు చేస్తే తాము వాటిని పరిశీలించగలమని పునరుద్ఘాటించారు అలాకాక స్థూలంగా ఆరోపణలు చేయడం శ్రీ జయప్రకాశ్‌నారాయన్‌కు తగదని అని కూడా ఆయన అన్నారు.

రాష్ట్రపతిపాలన ప్రసక్తి లేదు

పాట్నా, అక్టోబరు 6: బీహారులో ప్రస్తుతం జరుగుతున్న ఉద్యమాన్ని కాంగ్రెసుగట్టిగా ప్రతిఘటించగలదని, ఈ ఉద్యమానికి ఆర్. ఎస్ ఎస్, ఆనంద్‌మార్గ్, ఇతర ప్రజాస్వామ్య వ్యతిరేకశక్తుల నాయకత్వం కలదని కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ శంకర్‌దయాల్ శర్మ నిన్న ఇక్కడ ప్రతిపక్ష వారితో మాట్లాడుతూ చెప్పారు

ఎ ఐ సి సి ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రజిత్ యాదవ్‌తో కలసి శ్రీ శర్మ నిన్న ఢిల్లీ నుంచి ఇక్కడకు వచ్చారు.

ఈ ఉద్యమం జాతీయ వ్యతిరేకమైనదని, ప్రజాస్వామ్యవ్యతిరేకమైనదని శ్రీ శర్మ విమర్శించారు.

బీహారులో రాష్ట్రపతిపాలన ప్రవేశపెట్టే ప్రశ్నలేదని నాయకత్వాన్ని మార్చే సమస్య కూడా ప్రస్తుతానికి లేదని ఆయన స్పష్టం చేశారు.

జయప్రకాశ్ ప్రకటన

బీహారుబంద్ శాంతియుతంగా జరుగకుండాచేయడానికి దవర్జన్యాలను రెచ్చగొట్టేందుకు బీహారు ప్రభుత్వం సి. పి. ఐ. నాయకులతో కలసి కుట్ర పన్నినదని సర్వోదయనాయకుడు శ్రీ జయప్రకాశ్‌నారాయణ ఆరోపించారు.

పాట్నా తపేలు చోట్ల లాఠీఛార్జీలు, పోలీసు కాల్పులు జరగడానికి ఈ కుట్రయే కారణమని ఆయన అన్నారు.

కేంద్రమంత్రివర్గ కార్యదర్శి శ్రీ బి.డి. పాండే నిన్న ఢిల్లీ నుంచి విమానంలో పాట్నా వచ్చి రాష్ట్ర ఉన్నతాధికారులతో చర్చలు జరిపారు.

బీహారులో జయప్రకాశ్‌నారాయణ నాయకత్వాన జరుగుతున్న ఆందోళనకు అఖిలభారత

(మిగతా 4 వ పేజీలో)

ఆంధ్రలో మరో 5 లక్షల ఎకరాల్లో వరిసాగు: సుబ్రహ్మణ్యం ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 6 : ఆంధ్రప్రదేశ్‌లో అయిదు లక్షల ఎకరాల్లో వరి ధాన్యం అదనపు పంట పండించడానికి రాష్ట్రప్రభుత్వం అంగీకరించిందని, కేంద్ర ప్రభుత్వం అందుకు తగిన ఎరువులు, అవసరమైన సహాయం చేస్తుందని భారత ప్రభుత్వ వ్యవసాయ ఆహార శాఖల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఇవాళ ఇక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ తెలియజేశారు.

ఆహారరంగంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంచి కృషి చేస్తోందని అయిన కితాబు ఇచ్చారు. ధాన్యం ధర తక్కువగా పెట్టారని రైతులు గురించి అడగ్గా, ప్రస్తుత

మిగతా 4వ పేజీలో

ఈ 24న భుట్టో మాస్కో యాత్ర

పెషావర్, అక్టోబరు 6 : ప్రధానమంత్రి శ్రీ జుల్. ఎ. భుట్టో అక్టోబరు 24వ తేదీ అధికార హోదాలో మాస్కో వెడతారని పాకిస్తాన్ ఫెడరల్ మంత్రి శ్రీ అబ్దుల్ ఖాన్ నేడు ఇక్కడ ప్రకటించారు.

శ్రీ భుట్టో జూన్ నెలలో మాస్కో సందర్శించవలసింది. కాని సోవియెట్ యూనియన్ అభ్యర్థనపై అప్పట్లో ఆయన పర్యటన వాయిదాపడింది.

ముఖ్య ప్రకటన

నళినశ్రీ ప్రొడక్షన్స్ వారి నిత్యసుమంగళి (తెలుగు)

పై చిత్రమునకు ఈ క్రింద తెలుపబడినవారు ఆంధ్రాలో ఆయా ప్రాంతములకు హక్కుదారులు.

1. తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలకు హక్కుదారులు :
మెస్సర్స్ నళినశ్రీ ప్రొడక్షన్స్,
42, ఉస్మాన్ రోడ్. మద్రాస్—17.

2. వైజాగ్, శ్రీకాకుళం జిల్లాలకు డిస్ట్రిబ్యూటర్లు :
మెస్సర్స్ జైకిసాన్ పిక్చర్స్, విశాఖపట్నం

3. కృష్ణా, గుంటూరు, నెల్లూరు జిల్లాలకు మాత్రం లిడ్ రైట్ హోల్డర్స్
మెస్సర్స్ అశోక్ కుమార్ పిల్మ్స్, విజయవాడ

నళినశ్రీ ప్రొడక్షన్స్,
42, ఉస్మాన్‌రోడ్, మద్రాసు—17. ఫోన్: 444009.

ఇట్లు,
బి. నారాయణరావు,
ప్రొప్రయిటర్.

కృష్ణమీనన్ కాలధర్మం

న్యూఢిల్లీ, అక్టోబరు 6: రక్షణశాఖమాజీ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేటి తెల్లవారు జామున ఇక్కడి జి. బి. పంత్ ఆసుపత్రిలో మరణించారు. వీరి వయస్సు 77 సంవత్సరాలు.

శ్రీ వి.కె.కృష్ణమీనన్ భౌతికకాయానికి ఈ సాయంత్రం ఇక్కడ విద్యుత్ శ్మశాన వాటికలో దహన సంస్కారాలు జరిగాయి.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, దేశోపరాష్ట్రపతి శ్రీ జి. డి. జట్టి, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, కేంద్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు శ్రద్ధాంజలి ఘటించారు.

ఉదయం జి. బి. పంత్ ఆసుపత్రిలో కృష్ణమీనన్ మరణించారు. ఆసుపత్రి నుంచి భౌతికకాయాన్ని తీన్‌మూర్తి భవనానికి తీసుకువెళ్లారు.

సాయంత్రం 3.15 గంటలకు భౌతికకాయాన్ని రక్షణ సిబ్బంది, స్నేహితులు, టూరు లేని సైనిక శకటంపై ఉంచారు. 15 కి. మీ. దూరంలో గల స్మశానవాటికకు చేరడానికి 45 నిముషాలు పట్టింది.

మూడు సైనిక దళాల ప్రధాన అధికారులు మూడు సాయుధ విభాగాల తరపున మీనన్ భౌతికకాయంపై పుష్పమాలలు వేశారు. విద్యుత్ శ్మశానవాటిక వద్ద రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ తరపున మీనన్ భౌతికకాయంపై పుష్పమాల వేశారు ఢిల్లీ, చీఫ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిలర్ శ్రీ రాధారమన్‌మీనన్ భౌతికకాయంపై పూలమాల ఉంచారు.

గత శుక్రవారం నాడు శ్రీ మీనన్‌కు శస్త్రచికిత్స జరిగింది. నిన్న రాత్రి పరిస్థితి విషమించింది. ఈయనకు గత మార్చి 11 వ తేదీన మొదటిసారిగా లండన్‌లో గుండెపోటు వచ్చింది.

ఆయన ఏప్రిల్ 6 వ తేదీన ఢిల్లీకి తిరిగి వచ్చిన తర్వాత మే నెల మధ్య భాగం వరకు ఆసుపత్రిలో చికిత్స పొందారు.

శ్రీ కృష్ణమీనన్

యాంగమంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్, కాంగ్రెసు అధ్యక్షుడు డా. శంకర్‌దయాల్ శర్మ, పెక్కుమంది క్యాబినెట్ మంత్రులు, వివిధ రంగాలకు చెందినవారు ఈ అంత్యక్రియలకు హాజరయారు.

సైనిక శకటంలో కృష్ణమీనన్ భౌతికకాయాన్ని విద్యుత్ శ్మశాన వాటికకు సాయంత్రం నాలుగు గంటల తరువాత తీసుకువచ్చారు.

కృష్ణమీనన్ మరణవార్త ఉదయం తెలియగానే తమ శ్రద్ధాంజలి ఘటించడానికి అసంఖ్యాకంగా ప్రజలు తీన్‌మూర్తి, మార్గ్ వద్ద కృష్ణమీనన్ ఇంటికి వెళ్లారు.

రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్,

జీవిత సంగ్రహం

శ్రీ వి. కె. కృష్ణమీనన్ జాతీయ, అంతర్జాతీయ ఖ్యాతి గలవారు, ఎల్‌పోలోను, ఐక్యరాజ్య సమితిలోను భారత ప్రజల వాణిని అనేక సంవత్సరాల పాటు వినిపించారు. ఆసియా, ఆఫ్రికా ప్రజల స్వాతంత్ర్యోద్యమాలు గురించి, భారత దేశం చేపట్టిన శాంతియుత సహజీవన విధానం, నిబంధ విధానం గురించి అంతర్జాతీయ వేదికలపై వివరించారు.

శ్రీ కృష్ణమీనన్ 1897 మే 3 వ తేదీన కేరళలోని తెల్లిచేరిలో జన్మించారు. మద్రాసులో కాలేజీ విద్యను అభ్యసిస్తున్న కాలంలో శ్రీమతి అనిబిసెంట్ రచనల ప్రభావం ఈయన పై పడింది. హోం రూల్ ఉద్యమ ప్రచారకులిగా ఈయన 1924లో లండన్ వెళ్లారు. అక్కడ 28 సంవత్సరాలు వున్నారు. లండన్‌లో సోషలిస్టుగా మారి లేబరు పార్టీ రాజకీయాలలో ప్రముఖ పాత్ర

(మిగతా 4వ పేజీలో)

ఢిల్లీలో ప్రధాని నివాసంవద్దకు 30 వేలమంది యాత్ర: దేశంలో కాంగ్రెస్ అపసవ్య పరిపాలనకు నిరసన

న్యూఢిల్లీ, అక్టోబరు 6 : కొన్ని వేలమంది ప్రజలు నేడిక్కడ ప్రధాన మంత్రి నివాసం వరకు పూలేగియుగా వెళ్లారు. దేశంలో కాంగ్రెస్ అపసవ్య పరిపాలనకు నిరసన తెలపడం కోసం కమ్యూనిస్టేతర ప్రతిపక్షాల ఉద్యమం ప్రారంభాన్ని సూచిస్తూ ఈ పూరేగింపు జరిగింది.

86 సంవత్సరాల వృద్ధ రాజకీయవేత్త ఆచార్య జె. బి. కృపలానీ నాయకత్వంలోదాదాపు 30 వేలమంది స్త్రీ, పురుషులు, యువజనులు పెద్ద పెద్ద బ్యానర్ల అట్టలు పుచ్చుకొని ఉదయం 11 గంటలకు రామ్‌లీలా మైదానం నుంచి ఈ పూరేగింపు ప్రారంభించారు. ప్రదర్శనలు ప్రభుత్వ వ్యతిరేక నినాదాలుచేస్తూ పాత, కొత్త ఢిల్లీలలోని ముఖ్యమయిన వీధుల గుండా నడిచారు. వారిని పోలీసులు ప్రధాని నివాసానికి రెండువేల గజాల దూరంలో సూరీలాల్ నెహ్రూరోడ్డు, అక్బర్‌రోడ్డు కూడలిలో నిలిపివేశారు. ప్రధాని నివాసంచుట్టూరాతక్కువ శిరస్త్రాణాలు ధరించిన పోలీసులు, కాపలా కాస్తున్నారు. రాకపోకలను క్రమబద్ధం చేయడానికి ఆ ప్రాంతంలో ప్రత్యేకంగా అడ్డంకులను ఏర్పాటు చేశారు.

శ్రీ కృపలానీ నాయకత్వాన ఏడుగురు సభ్యులుగల ఒక ప్రతినిధివర్గంవారు ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకొన్నారు. ప్రదర్శకుల తరపున, భారత పౌరుల తరపున కోర్కెల పత్రాన్ని శ్రీ కృపలాని ప్రధానికి అందజేశారు. పరిపక్వం చెందిన ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వం నెరవేర్చవలసివున్న కోర్కెలనే తాము ఈపత్రంలో కోరామని శ్రీ కృపలానీ ప్రధానికి చెప్పినట్లు తెలిసింది.

రూపాయి: కొత్త నోట్లు

న్యూఢిల్లీ, అక్టోబరు 6 : భారతప్రభుత్వం త్వరలోనే కొత్త రూపాయి కరెన్సీ నోట్లు జారీ చేస్తున్నది. ఈ నోట్ల డిజైనులో మార్పు వుండదు. దాని నెంబరు చివర చెప్న అక్షరం "జ" వుంటుంది. ప్రారంభంలో 1/2 అని ఉంటుంది. దీనితోపాటు ఇప్పుడున్న పాత రూపాయి కరెన్సీ నోట్లు కూడా చెల్లుతాయి.

—:o:—

న్యూఢిల్లీ, అక్టోబరు 6 : పాకిస్తాన్‌లో విద్వంసక చర్యలు, దవర్జన్యాలు, గూడచారి చర్యలు కొనసాగించిన వారిని త్వరితంగా విచారించడానికిగాను కేంద్ర ప్రభుత్వం ఒక ఆర్డినెన్సును జారీ చేసింది. పాకిస్తాన్ అంతటా తక్షణం ఈ ఆర్డినెన్స్ అమలులోకి వచ్చింది



కృష్ణమీనన్‌కు రాష్ట్రపతి, ప్రధాని జోహార్లు

న్యూఢిల్లీ, అక్టోబరు 6 : శ్రీ వి. కె. కృష్ణమీనన్ మృతివల్ల దేశం ప్రముఖ రాజనీతిజ్ఞుని, గొప్ప నాయకుని కోల్పోయిందని, ఆయన తనకు గొప్ప మిత్రుడు, సోదరునివంటివాడని రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ తమ సంతాప సందేశంలో పేర్కొన్నారు.

శ్రీ మీనన్ తన ప్రతిభా విశేషాలన్నింటిని దేశ సేవకు వినియోగించారని, తన జీవితాంతం దేశసేవకు అంకితమైనారని రాష్ట్రపతి తెలియజేశారు.

శ్రీ వి. వి. గిరి సంతాపం

బెంగుళూరు, అక్టోబరు 6 : తనకు అత్యంత ప్రియమిత్రుడైన శ్రీ వి. కె. కృష్ణమీనన్ మరణం తనకు తీవ్ర సంతాపం కలిగించిందని మాజీ రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి తమ సంతాపసందేశంలో పేర్కొన్నారు.

"ఆయన నిర్వహించిన పెక్కు కార్యక్రమాలలో తోడుగా వుండే అదృష్టం నాకు కలిగింది. దేశ రాజకీయ స్వాతంత్ర్యం కోసం ఆయన సర్వంత్యాగం చేశారు. ప్రముఖ దేశభక్తునిగా జాతీయంగా, అంతర్జాతీయంగా ఆయనకు మంచి పేరు వుంది. మన దేశ చరిత్రలో ఈ క్లిష్టదశలో ఆయన లేనిలోటు తీరనిది" అని శ్రీ గిరి వివరించారు.

ప్రధాని జోహార్లు

న్యూఢిల్లీ, అక్టోబర్ 6 : శ్రీ వి. కె. కృష్ణమీనన్ మృతితో ఒక అగ్నిపర్వతం అదృశ్య మయిందని ప్రధాని శ్రీమతి గాంధి తమ సంతాప సందేశంలో పేర్కొన్నారు

శ్రీ కృష్ణమీనన్ ప్రగాఢమైన సిద్ధాంతాలు, చొరవ, మేధాశక్తి కలవాడని, దేశం కోసం అంకితమైనవారని ప్రధాని అన్నారు. మన స్వాతంత్ర్యోద్యమ ప్రతినిధిగా ఐరోపాలో ఆయన చేసిన కృషి, ఇతర దేశాలలో చైతన్యవంతమైన ఉద్యమాలతో ఆయనకు గల సంబంధం మన జాతీయ చరిత్రలో అంతర్భాగమని ఆమె చెప్పారు.

భారత్‌కు స్వాతంత్ర్యం లభించిన అనంతరం ఐక్యరాజ్యసమితిలోను, ఇతర ప్రపంచ వేదికలలోను మన విబంధ, శాంతియుత సహజీవన విధానాలను గురించి, వలసతత్వం జాతి విచ్ఛిన్నతలపట్ల మన వ్యతిరేకతనుగురించి అనర్గళమైన ఉపన్యాసాలద్వారా ప్రస్తుటం చేసిన ప్రముఖ వ్యక్తులలో ఆయన ఒకరని ప్రధాని అన్నారు.

నూతన అంతర్జాతీయ వ్యవస్థనిర్మాణంలో ఆయన నిర్విరామ కృషి చేశారు. దేశాన్ని స్వావలంబనమార్గం వైపు నడిపించడానికి ఆయన పట్టుదలతో కృషిచేశారు. ఆయన నిర్మోహమాట ధోరణి పెక్కు వివాదాలకు కారణభూతమయింది కాని ఆయన తాను నమ్మిన సిద్ధాంతాలను తు. చ. తప్పక అచరిస్తూవచ్చారు. మన రాజకీయ జీవనంలో ప్రముఖ పాత్ర వహించిన శక్తివంతుడైన సమకాలికుని మనం కోల్పోయాము" అని శ్రీమతి గాంధి వివరం వ్యక్తం చేశారు.

శ్రీ జలగం వెంగళరావు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు తమ సంతాప సందేశంలో ఇలా పేర్కొన్నారు : (శ్రీ వి. కె. కృష్ణమీనన్ మృతితో రాజకీయ రంగంలో మరొక ప్రముఖ నాయకుడు అస్తమించాడు. పండిత్ నెహ్రూకు కుడిభుజంగా శ్రీ మీనన్ ప్రపంచమంతటా శాశ్వతముద్రను నిడివెళ్లారు. దేశంకోసం తాను మంచిదనుకున్న పనిని సమర్థికోత్సాహంతో నిర్వహించిన వ్యక్తి

(మిగతా 2 వ పేజీలో)

తెలుగు పట్టభద్రులకు ఉద్యోగాలలో ప్రాధాన్యతకు నిబంధనలు సవరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 6 : తెలుగు బోధన భాషతో ఉత్తీర్ణులైన పట్టభద్రులకు ఉద్యోగాలలో ప్రాధాన్యత ఇచ్చేందుకు వీలుగా సర్వీస్ కమీషన్ నిబంధనలు సవరించే విషయం పరిశీలనలో ఉన్నట్లు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేటి ఉదయం ఇక్కడ తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రాచ్య భాషా పట్టభద్రుల ప్రథమ మహాసభకు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేస్తూ కొద్ది సంవత్సరాలలో రాష్ట్ర స్థాయిలో తెలుగు అధికార భాషగా అమలు చేయడానికి ప్రభుత్వం సకల చర్యలు తీసుకుంటున్నదని అన్నారు.

సభకు విద్యాశాఖమంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంలో ఏర్పాటు చేసిన పాట్యపుస్తక ప్రదర్శనకు రిపబ్లిమంత్రి శ్రీ పి. నరసారెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు తమ ప్రసంగం కొనసాగిస్తూ సంస్కృతం లభివృద్ధికిగాను గుంటూరులో నెలకొల్పే విశ్వవిద్యాలయంలో ఒక ఆచార్యపీఠం ఏర్పాటు చేయ సంకల్పించినట్లు వెల్లడించారు. సంస్కృతం అభివృద్ధికి తిరుమల—తిరుపతి దేవస్థానం నిధులు ఇతర వదాన్యులు ఇచ్చే భూరి విరాళాలు వినియోగించదలచినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రాచ్య భాషలను ఎక్కువ మంది అధ్యయనం చేసేందుకు తగు ప్రోత్సాహం కలుగ జేస్తామని, ప్రాచ్య భాషా పట్టభద్రుల సమస్యలను ప్రభుత్వం సానుభూతితో పరిష్కరిస్తుందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

రెవెన్యూ మంత్రి శ్రీ నరసారెడ్డి మాట్లాడుతూ ప్రాచ్య భాషల అభివృద్ధి అవశ్యకతను వివరించారు. ప్రాచ్య భాషా పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి తోడ్పడ గలమని హామీ ఇచ్చారు.

విద్యామంత్రి శ్రీ కృష్ణారావు రాష్ట్రంలో సంస్కృత విశ్వవిద్యాలయం స్థాపనకు సర్వ విధాల సంఘం అంగీకరించలేదని చెప్పారు. అయితే ప్రాచ్య భాషాధ్యయన కేంద్ర సంస్థను ఏర్పాటుచేసి, తద్వారా సంస్కృతం అభివృద్ధికి దోహదం చేయాలని సంకల్పించినట్లు ఆయన తెలియ జేశారు. ఇందుకు తిరుమల తిరుపతి దేవస్థానం నిధులు వినియోగించగలమని విద్యామంత్రి వివరించారు. రాష్ట్రంలో తెలుగు—ఉర్దూ భాషల అభివృద్ధికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నదని పేర్కొన్నారు.

ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు శ్రీ సి. హెచ్. వెంకటేశ్వరరావు స్వాగతం చెప్పారు. శ్రీ వి. హనుమంతరావు పరిచయ వాక్యాలు పలికారు. శ్రీ సయ్యద్‌హుస్సేన్ వందన సమర్పణ చేశారు.

—:o:—

మద్రాసులో ఒక దుకాణదారు అరెస్టు

మద్రాసు, అక్టోబరు 6 : మహమ్మద్ మొహియుద్దీన్ అనే ఒక దుకాణదారుని, మొహియుద్దీన్ అబ్దుల్‌ఖాదర్ అనే మరొకరిని అంతరంగిక భద్రతా చట్టం కింద నేటి ఉదయం పోలీసులు అరెస్టుచేసి, డిటెన్షన్‌లో ఉంచడానికిగాను సెంట్రల్ జైలుకు పంపారు. తమిళనాడు ప్రభుత్వం ఈ అరెస్టులుచేసింది.

చిట్‌ఫండ్ కంపెనీ యజమానివద్ద పత్రాల స్వాధీనం

కొచ్చిన్, అక్టోబరు 6 : తురపూర్‌లో చిట్‌ఫండు కంపెనీ యజమాని వ్యాపారం సాగించే భవనంపై రాబడి పన్ను శాఖ గూడచారి శాఖ విభాగంవారు దాడి జరిపారు. అయిదు లక్షల రూపాయల పన్ను ఎగవేతకు సంబంధించిన పత్రాలను స్వాధీనపరచుకున్నారని నేడిక్కడ అధికారికంగా తెలియజేశారు.

1970 నుండి ఆయన తెలుగు కథలు రాయిస్తున్నారు. 80 లక్ష రూపాయల లెక్కలోకి రానివి పన్నుకు లేరింది. అంతేకాదు, కారులు, భవనాలు, నగలపై పెట్టుబడి పెట్టారు.

బీహారులో బంద్ సందర్భంగా 2500 మందిఅరెస్ట్

పాట్నా, అక్టోబరు 6 : బీహారులోమూడు రోజులపాటు బంద్‌జరిగిన సందర్భంలో మొత్తం 2500 మందిని అరెస్టు చేశారని హోంశాఖ కార్యదర్శి శ్రీ ఆర్. ఎస్. దాస్ నేడిక్కడ చెప్పారు.

రాంచి, సింగ్‌భమ్, హజారిబాగ్, గిరిడి, ధన్‌బాద్, పలమూన్, పూర్ణియా, కతిహార్ జిల్లాలలో బంద్ జరగలేదని మిగతా 23 జిల్లాలలో బంద్ పాక్షికంగానే జరిగిందని ఆయన తెలిపారు.

ఏప్రిల్ పాట్నా రైల్వేస్టేషన్‌పై జరిపిన మంది దాడిలో తూర్పురైల్వేపనుల క్యాబిన్‌ను, ఒక గూడ్సురైలును తగులబెట్టారని దవర్జన్య చర్యల నివారణకు పోలీసులు మూడుసార్లు కాల్పులు జరుపవలసి వచ్చిందని పాట్నాజిల్లా మేజిస్ట్రేట్ శ్రీ వి. ఎన్. టాండన్ చెప్పారు.

జయప్రకాశ్ నారాయణను అరెస్టు చేశారన్న అబద్ధపు వార్తలు రావడంవల్ల పాట్నాలో నిన్నటి సంఘటనలు జరిగాయని, దవర్జన్యాలు దూసరాండ, విధ్వంసచర్యలు జరిగినవని సి. ఆర్. పి. వ్యాన్‌పై ఒక చేతిబాంబు విసరగా ఒక సి. ఆర్. పి. పోలీసు తీవ్రంగా గాయపడ్డాడని శ్రీ దాస్ వివరించారు. నగర కోర్టుకార్యాలయంపైకూడా బాంబులు విసరబడినవన్నారు.



ఆంధ్ర సచిత్ర వారపత్రిక
చదవండి

ఆంధ్రా యూనివర్సిటీ
టెండరు నోటీసు

No.A 1V-i-1242/73 dt. 28-9-74

ఆంధ్రా యూనివర్సిటీ కాంపస్ నందలి పనులకు కావలసిన 60 ఫిథిపీనుల ట్యూబ్ లైట్‌ఫిట్టింగులు సరఫరా చేయుటకు సీలు వేసిన టెండర్లను రిజిస్ట్రార్, ఆంధ్రా యూనివర్సిటీ, వాల్తేరువారు 8—11—74 సా. 4 గంటలవరకు కోరుతున్నారు. షెడ్యూళ్లు, స్పెసిఫికేషనులను దరకాస్తు పెట్టుకొని, రు. 4—00 లు చెల్లించి రిజిస్ట్రార్ వారి నుండి పొందవచ్చును.

వి. ఏ. నరసింగరావు,
అసిస్టెంటు కంట్రోలర్ అన్ పైనాన్స్.

నిరోధ్
వెల
25
పైసలకు
3
అక్టోబరు 1, 1974 నుంచి
కుటుంబ నియంత్రణ
విభాగం
భారత ప్రభుత్వం.
davp 74/244

మద్రాస్ సిటీ సివిల్ కోర్టు
O. S. No. 2583/1974

వాది: పి. ఎస్. కాళిదాసు.

ప్రతివాదులు: పి. శ్రీనివాసరెడ్డి & శ్రీమతి పి. చంద్రశేఖరరెడ్డి, C/o బాలసుబ్రమణియ రెడ్డి, మంచాలపేటి, తిరుపతి, చిత్తూరు జిల్లా.

రు. 3500 లకు రాబట్టుకొనుటకు వాది చేత దాఖల చేయబడిన పై దావా 7.11.74 నాడు 8వ జడ్జి ఎదుట విచారణకై వాయిదావేయ బడినదనియు 2వ ప్రతివాది ఆ దినం కోర్టుకు వచ్చి తనవాదము తెలుపుకొనిచో, దావా విచారింపబడి పరోక్షంగా తీర్మానింపబడునని యు పై 2వ ప్రతివాదికి నోటీసు యివ్వబడినది.

మద్రాసు, 7.10.74 | వి. ఆర్. గోపాలన్, సీనియర్ అడ్వకేటు, వాది తరపు వకీలు.

నోటీసు

ఇందుమూలమున ఎల్లరకు తెలియచేయు నది యేమనగా నా క్లయింటు రావిపాటి లక్ష్మీ హరిప్రసాదున్ను నెల్లూరు వాస్తవ్యులు శ్రీ రామిశెట్టి చిరంజీవిరావు, శ్రీ ఎస్.బి.సిద్దా, గుంటూరు వాస్తవ్యులు శ్రీ పిడతల ప్రభాకర రెడ్డిగారి భార్య జ్యోతిరెడ్డిగార్లు కలసి మహా రాష్ట్ర సీడ్సు కార్పొరేషను అను పేరుతో నెల్లూరులో చేయు వ్యాపారములో నుంచి నా క్లయింటును అక్రమముగా తొలగించు యత్నములో ఆగస్టు – 27, 28 మరియు 29, 1974 తేదీలలో అనేక దురాగతములకు పాల్పడి నా క్లయింటు అయిన శ్రీ రావిపాటి లక్ష్మీహరిప్రసాదుకు ప్రాణహాని కలిగించెదమని భయపెట్టి నా క్లయింటువద్ద నుండి రు. 40,000, (నలుబది వేల రూపాయలు) లాగుకొనిరి. తదుపరి రు5 (అయిదు రూపాయల) విలువగల ఖాళీ స్టాంపులపై నా క్లయింటు సంతకములను పొందియున్నారు. మరియొక 5 రు. స్టాంపు పై పార్టనరు షిప్పు సరందరు డాక్యుమెంటు అని చెప్పి నా క్లయింటు సంతకమును పొందియున్నారు. అదే విధముగా పై ముగ్గురి పేర్లతో నా క్లయింటు రు. 7000 ఒక్కొక్కరివద్ద నుండి ముట్టినట్లు రసీదులు వ్రాయించు కొనినారు. మరియు చిరంజీవిరావు గారి మిత్రులైన గుంటూరు పట్నం బజారులోని శ్రీనివాస ఏజెన్సీస్ మేనేజింగుపార్టనరు అయిన శ్రీ సాంబశివరావుగారివద్ద నుండి నా క్లయింటు రావిపాటి లక్ష్మీహరిప్రసాదుకు రు. 45 వేలు వారి షాపు నిమిత్తము తెగుళ్ల మందులు కొనుటకు నా క్లయింటుకు ముట్టినట్లు బలవంతముగా మరియొక రసీదు వ్రాయించుకొనియున్నారు. పై విధముగా సదరు నెల్లూరు మహారాష్ట్ర సీడ్సు కార్పొరేషనులో అనేక దురాగతములు, అక్రమాలు జరుగుచున్నవిగాన పై ఫరముతో సంబంధము కలవారికి సంబంధము పెట్టుకోదలచిన వారికి ఇందు మూలమున హెచ్చరిక చేయుడమయినది. పైన ఉదహరింపబడిన రసీదులు డాక్యుమెంట్లు వగైరాలు ప్రాణహాని భయము కలిగించి నా క్లయింటునుండి గుంజుకొనియున్న కారణమున అవి ఎంత మాత్రము చెల్లవేరవు. కంపెనీ ప్రారంభ సమయంలో పార్టనరు షిప్పు డీడుపై తప్ప నా క్లయింటు యే యితర అగ్రిమెంట్లు, రసీదులు, ప్రామిసరి నోట్లుపై సంతకము పెట్టియుండలేదు. రిజిస్ట్రారు ఆఫ్ ఫరమ్సు వారికి కూడా ఇందు మూలమున తెలియజేయడమైనది.

జూపూడి యజ్ఞనారాయణ, బి.ఎ.బి.ఎల్.,
అడ్వకేట్.

నరసాపురం మునిసిపాలిటీ
ప్రకటన

ఇందు మూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా 1965 సం.రం ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీ చట్టము సెక్షన్ 83 పురస్కరించుకొని కౌన్సిల్ తీర్మానము నెం. 35 తేది.30—4—73 నరసాపురం మునిసిపల్ ఏరియాలో నీటిసరఫరా మరియు డ్రైనేజి పన్ను ఇండ్ల సంవత్సర అద్దె విలువపై విధింపతలచెట్టి, అట్టి విధింపుపై ఏదేని ఆక్షేపణలు కాని అభ్యంతరములు కాని వున్నచో దాఖలుచేసుకొన వలసిదిగా కోరుతూ తేది, 12—7—1974 "ఆంధ్రపత్రిక" దినపత్రికలోను ఇతర స్థలములలోను ప్రచురించడమైనది. అందుపై ఏవిధమైన అభ్యంతరములు గాని ఆక్షేపణలు గాని సవరణలు గాని రానందున, కౌన్సిలు తీర్మానము 122 తేది31—8—74 నదరు రేట్లు ఖాయపరచడమైనది. మరియు గజట్నెమెంటు అర్డరు నెం. 722 ఎం. ఎ. తేది.20—6—74నందు అనుమతియిచ్చియున్నారు. అందు పై కౌన్సిలు తీర్మానమునుసరించి తేది.1—10—74 నుండి యీ క్రింది షెడ్యూలులో సూచించిన ప్రకారము నీటిసరఫరా మరియు డ్రైనేజి పన్ను మునిసిపల్ ఏరియాలో గల ఇండ్ల సం. ర అద్దె విలువపై మూలు చేయుటకు 1965 సం.రం ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టము సెక్షన్ 81, 85 (1) (బి) మరియు వాని క్రింద జారీకాబడిన నిబంధనల ప్రకారం విధించబడునని తెలియజేయడమైనది.

షెడ్యూలు

అస్తి పన్ను: 1965 సం. రం ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టములోని సెక్షన్ 85 క్రింద అస్తిపన్ను (ఇండ్లపై) యీదిగువ నుదహరించిన రేట్లు ప్రకారం మునిసిపల్ ఏరియాలో 1—10—74 నుండి విధించుట.

అస్తిపన్ను స్వభావము	అస్తిపన్ను సం:ర అద్దె విలువపై ప్రస్తుతపు పన్ను రేటు అర్ధ సం.నకు	అస్తిపన్ను ఇండ్ల విలువపై విధించిన పన్ను ఎప్పటి నుండి అర్ధ సం.నకు	అస్తిపన్ను విధించబడిన ప్రస్తుతపు పన్ను	అస్తిపన్ను ఇండ్ల విలువపై విధించబడిన పన్ను ఎప్పటి నుండి	అస్తిపన్ను ఇండ్ల విలువపై సం.రఅద్దె విలువపై ప్రస్తుత పన్ను	అస్తిపన్ను ఇండ్ల విలువపై విధించబడిన పన్ను ఎప్పటి నుండి	అస్తిపన్ను ఇండ్ల విలువపై ప్రస్తుత పన్ను	అస్తిపన్ను ఇండ్ల విలువపై విధించినరేటు ఎప్పుడు
1	2	3	4	5	6	7	8	9
1. సాధారణ పన్ను	4%	4% 1.10.74						
2. లైటింగు	4%	4% 1.10.74						
3. పరిశుభ్రతపన్ను	1.5%	1.5% 1.10.74						
4. నీటిసరఫరా మరియు డ్రైనేజి పన్ను	1.5% (2:1)	3.5% 1.10.74 (6:1)						

N.B: విద్యాపన్ను, లైబ్రరీ సెస్సు అస్తిపన్ను పై సర్‌చార్జి ప్రస్తుతమున్న రేట్లే వర్తించబడును.

ఎస్. ఎస్. రామకృష్ణారావు,
కమీషనర్ అండ్ స్పెషల్ ఆఫీసర్,
నరసాపురం మునిసిపాలిటీ.

నరసాపురం
తేది 9.9.1974

మిని బస్సుప్రమాదం : మృతుల కుటుంబాలకోసం నల్గొండలో నిధి సేకరణ

నల్గొండ, అక్టోబరు 6: ఈ నెల 2 వ తేదీన నకరేకల్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాల సంక్షేమం కోసం జరిగినంత మొత్తాన్ని పోగుచేయాలని ఇక్కడ ఏర్పాటయిన పౌరసంఘం నిన్న నిర్ణయించింది. ఈ ప్రమాదంలో నల్గురు హైదరాబాద్ జర్నలిస్టులు ఒక రైల్వేఉద్యోగి ఒక బాలుడు మరణించిన విషయం విదితమే. పౌరసంఘం జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ జి. గురునాథరావు నివాసంలో సమావేశమై నవంబర్ 1 లోగా మృతుల కుటుంబాలకు కనీసం తలా పదివేల రూపాయలను నిరాళంగా యివ్వాలని తీర్మానించింది.

ప్రజలనుంచి నిరాళాలను సేకరించడం ద్వారాను, సహాయ కార్యక్రమాల ద్వారాను ఈ మొత్తాన్ని సేకరిస్తారు. సంఘ సభ్యులు తలా 116 రూపాయల నిరాళం యిచ్చారు.

మూర్తూజాకు ఎడమకాలు తొలగింపు

హైదరాబాద్, అక్టోబరు 6: నకరేకల్ వద్ద మినిబస్సు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రెహనుమా డెక్కన్ విలేఖరి శ్రీ హిలాల్‌మూర్తుజా ఎడమ కాలును నిన్న వైద్యులు తీసివేశారు. మూర్తుజా ప్రాణం కాపాడాలంటే ఎడమ కాలును తీసివేయడం తప్పనిసరి అని వైద్యులు నిర్ణయించి శస్త్ర చికిత్స చేశారు.

గాయపడిన మిగతా విలేఖరుల పరిస్థితి సంతృప్తికరంగా వున్నది.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, మంత్రులు శ్రీ రాజమల్లు శ్రీ ఆసిఫ్ షాషా పలువురు శాసనసభ్యులు గాయపడిన జర్నలిస్టులను పరామర్శించి వచ్చారు.

మదనపల్లి డిస్ట్రిక్టు మునసబ్ కోర్టు
O. S. 1378/73

వాది: ప్రకాష్ ఫైనాన్స్ కార్పొరేషన్, మదనపల్లి

ప్రతివాదులు: కె. పాన్నుస్వామి వగైరా

వారి బ్యాంకులో ప్రతివాదులు రు. 750 బాకీ అయినందున సదరు మొత్తమును రాబట్టుకొనుటకు వారి దావా వేసినందున, నీకేమియైనా ఆక్షేపణలున్నయెడల 8.10.74 పగలు 11 గంటలకు పై కోర్టువారియెదుట హాజరై తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానింపబడును.

సి. తిమ్మారెడ్డి,
వాదితరపు వకీలు.

వేలం అమ్మకము

ఇ. ఎస్. డి. ఎం. ఎస్. డి. జి. ఒ. సి. పద్ద తేది 9—10—74 నాడున్నూ, ఎం & జి. ఎస్. డి, అశోకపురం, మెట్రోసూర్ సౌత్‌నందు తేది 16—10—74 నాడున్ను జి.ఎస్.డి. దక్షిణరైల్వే పెరంబూరునందు తేది 23—10—74 నాడున్నూ లూ దినములలో ఉ 9 గంటలనుండి చంద్రమణి కంపెనీ, & మద్రాసు—1 వారిచేత (ఫోన్: 21276) తాజా షెడ్రాస్ కటింగులు, తుక్కు, వివిధ రకములైన ఉక్కు రైలు కమ్మలు, ఖాళీ పీపాలు, పనికిరానట్టి రోలింగు స్టాకు వగైరా బహిరంగ వేలమున విక్రయింపబడును

రాష్ట్రస్థాయిలో వ్యవసాయ వస్తు ధరల సంఘం : గ్రామీణ ప్రజా సమితి విజ్ఞప్తి

విజయవాడ, అక్టోబరు 6 : ఆంధ్ర గ్రామీణ ప్రజాసమితి సర్వసభ్య సమావేశం యుటీవల యిక్కడ శ్రీహెచ్.ఆర్. శాయోజీ రావు అధ్యక్షతన జరిగింది. శ్రీయుతులు ఎన్. జి. రంగా, పి. తిమ్మారెడ్డి, కె. బుచ్చయ్య, చిన్న నాగయ్య, యడ్లపాటి వెంకటరావు, రోశయ్య ప్రభృతి నాయకులు వివిధ జిల్లాల నుంచి 150 మందికి పైగా ప్రతినిధులు హాజరయినారు.

రైతులు, వ్యవసాయకూలీలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఈ సమావేశంలో చర్చించారు.

వ్యవసాయ వస్తు ధరల సంఘం అఖిల భారత ప్రాతిపదికపై ఏర్పాటయినదనీ, వివిధ రాష్ట్రాలలో ఉత్పత్తికి సంబంధించి నెలకొని ఉన్న విభిన్నమయిన సాంఘిక, ఆర్థిక పరిస్థితులను, సంపినీ పద్ధతులకు ఈ సంఘంసిఫారసులకు వర్తింప జేయడం అంత తేలికయిన పని కాదని సమావేశం అభిప్రాయ పడింది. అందుచేత కేంద్ర సంఘం కృషికి మద్దతుగా ఉండడం కోసం రాష్ట్రస్థాయిలో వ్యవసాయవస్తు ధరల సంఘాన్ని నియమించి రైతులకు, వ్యవసాయ కూలీలకు అందులో ప్రాతినిధ్యం కల్పించాలని సమావేశం సూచించింది.

రైతులపై పన్నులభారం యిప్పటికేఅధికమయిందని, అందుచేత అయిదు నుంచి 15 ఎకరాలలోపు భూమి ఉన్న రైతులపై అదనపు భారం వేయవద్దని, అయిదు ఎకరాలలోపు మాగాణి, పది ఎకరాలలోపు మెట్టవున్న రైతులను లెవీలు, శిస్తులు, విద్యుత్ కనీస వినియోగం పరిమితుల నుంచి మినహాయించాలని సమావేశం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

ధరల సూచి ప్రకారం ఉద్యోగులకు కరువు భత్యాన్ని ఏ విధంగా పెంచుతున్నారో, ఆ విధంగానే రైతులకు కూడా వ్యవసాయ పనిముట్ల ధరలు, ఎరువులు, క్రిమినాశిని అవుషధాలు మొదలయిన వాటిధరలు పెరుగుదలనుబట్టి ధాన్యాసేకరణ ధరలను నిర్ణయించాలని సమావేశం కోరింది.

ఎరువుల సంపిని విషయంలో విచ్చలవిడిగా సాగుతున్న అవినీతినిరోధించవలసిందిగా సమావేశం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

రైతులు పండించే ప్రత్తినంతటినీ, ఎప్పటికప్పుడు నిర్ణయించే ధరల ప్రకారం ప్రత్తి కొనుగోలు సంస్థవారే కొనుగోలు చేయాలని సమావేశం కోరింది. ప్రత్తిని మిల్లర్లు కొనుగోలు చేయడంపైన, ప్రత్తికొనుగోలు సంస్థకు, మిల్లర్లకుబ్యాంకులు ఋణాలు యివ్వడం పైన యిప్పుడువున్న ఆంక్షలను సడలించాలని లేదా రద్దు చేయాలని కూడా సమావేశం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

అవినీతిని, బ్లాక్‌మార్కెటింగ్‌ను నిరోధించడానికి నాగరిక నిఘా సంఘాలను ఏర్పాటు చేయవలసిందిగా గ్రామీణ ప్రజలకు సమావేశం సూచించింది.

—:o:—

ఉద్యోగులు-ఉద్యోగాలు

హైదరాబాద్, అక్టోబరు 6 : శ్రీ టి. వేదాంతం పెలవు నుంచి తిరిగిరాగానే అనంతపురం జిల్లా కలక్టరుగా నియమితులయ్యారు. ఆ స్థానంలో అక్కడ వున్న శ్రీ టి' బాలకృష్ణన్, పి. డబ్ల్యు. డి. శాఖలో సంయుక్త కార్యదర్శిగా నియమితులయ్యారు. శ్రీ గులాం జీలాని, పి. డబ్ల్యు. డి. లో డిప్యూటీ సెక్రటరీని సహకార సంఘాల అదనపు రిజిస్ట్రారుగాను, చక్కెర డైరెక్టరుగాను నియమించబడ్డారు.

గంటల పంచాంగం

శ్రీఆనందనామ సం. నిజభాద్రపద బ. షష్ఠి:

1974 వ సం. అక్టోబరు 7 సోమవారం

సోమ: బ. షష్ఠి: ప. 3.33, మృగశిర: రా. 11.18, శేష వర్జ్యం: . ఉ. 6.49 వరకు.

1974 వ సం. అక్టోబరు8 మంగళవారం

మంగ: బ.సప్తమి : ప. 2.07, ఆర్ద్ర : రా. 10.27, వర్జ్యం: ఉ. 7.24 మొదలు 8.57 వరకు.

గాంధి జయంతినాడు ఢిల్లీ వచ్చిన ఇరాన్ చక్రవర్తి దంపతులు రాజఘాట్‌లో మహాత్ముని సమాధిపై పుష్పవలయం వుంచి శ్రద్ధాంజలి ఘటించిన దృశ్యం.

కృష్ణమీనన్ కుజోహార్లు

(1 వ పేజీ తరువాయి)

ఆయన."

శ్రీ ఖండూభాయ్ దేశాయ్

హైదరాబాద్, అక్టోబరు 6 : శ్రీ కృష్ణ మీనన్ మృతి తనకు తీవ్ర సంతాపాన్ని కలుగచేసిందని, ఆయన దవుత్య ప్రతినిధిగా మంత్రిగా దేశానికి సేవచేసిన గొప్ప దేశ భక్తుడని, చక్కటి అంతర్జాతీయ సంబంధాల పరిరక్షణలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ ఖండూభాయ్ దేశాయ్ తమ సంతాప సందేశంలో పేర్కొన్నారు.

శ్రీ కామరాజ్ శ్రద్ధాంజలి

మద్రాసు, అక్టోబరు 6 : శ్రీ కృష్ణ మీనన్ మృతివల్ల దేశం గొప్ప నాయకుని, మేధావిని, పార్లమెంటేరియన్‌ను కోల్పోయిందని సంస్థా కాంగ్రెస్ నాయకుడు శ్రీ కె. కామరాజ్ శ్రద్ధాంజలి ఘటించారు.

దేశ స్వాతంత్ర్యానికి ముందు 25 ఏళ్ల నాడు శ్రీ కృష్ణమీనన్ బ్రిటన్‌లో వుండి భారత్ స్వాతంత్ర్యం కోసం తీవ్రంగా కృషి చేశారని, స్వతంత్ర భారతదేశంలో జవహర్‌లాల్ నెహ్రూ నాయకత్వంలో వివిధ హోదాలలో సేవ చేశారని ఆయన అన్నారు

తమిళనాడు గవర్నర్ శ్రీ కె. కె. షా, తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి ముస్లింలీగ్ ప్రధానకార్యదర్శి శ్రీ సిహెచ్. మహ్మద్‌కోయా, శ్రీలంకలో మాజీ భారత హైకమీషనర్ శ్రీ కె. పి. కేశవ మీనన్, కేంద్ర సహ్యులు, పునరావాసశాఖా మంత్రి శ్రీ ఆర్. కె. ఖాదిల్కర్, బ్రిగేడియర్ ఆర్. శ్రీనివాసన్, పార్లమెంటుసభ్యుడు శ్రీ ఎ. కె. గోపాలన్, కేరళ ముఖ్యమంత్రి శ్రీ సి. అచ్యుతమీనన్, కేరళ ఆహారమంత్రి శ్రీ పాల్. పి. మణి, కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ దేవరాజఅర్సు, కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎ. కె. ఆంటోనీ, కేరళ గవర్నర్ శ్రీ ఎన్. ఎన్. వాంచూ ప్రభృతులు శ్రీ వి. కె. కృష్ణమీనన్ మృతికి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

—:o:—

కొట్టాయం, అక్టోబరు 6 : కేరళవార్తా పత్రికల యజమానుల సంఘం వారు నవంబరు 1 నుంచి తమ పత్రిక ధరను కనీసం మూడు పైసలకు పెంచాలని తీర్మానించారు.

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం: వి.బి.రాజు విశ్వాసం

విశాఖపట్నం, అక్టోబరు 6 : ఎలాంటి పరిస్థితులలోను విశాఖపట్నం ఉక్కు కర్మాగారం నిర్మాణం ప్రతిపాదన ఎదులుకోవడం జరగదన్న విశ్వాసాన్ని కాంగ్రెస్‌పార్లమెంటరీ పార్టీ వుపనాయకుడు శ్రీ వి. బి. రాజు వ్యక్తం చేశారు.

శ్రీ రాజు నిన్న ఇక్కడ విలేఖరులతో మాట్లాడుతూ, ఇటీవల కేంద్ర ఉక్కు శాఖ మంత్రి శ్రీ కె. డి. మాలవీయను కలుసుకుని, ఉక్కు కర్మాగారం నిర్మాణం విషయమై ఆయన చేసిన ప్రకటనవల్ల ఏర్పడిన అపోహలను గురించి చర్చించిన 35 మంది ఆంధ్రప్రదేశ్ పార్లమెంటు సభ్యుల ప్రతినిధివర్గంలో తాను కూడా వున్నానని అన్నారు. పత్రికలలో వచ్చిన విధంగా శ్రీ మాలవీయ చెప్పలేదన్న అభిప్రాయం తనకు కలిగిందని, దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా మొత్తంమీద ఉక్కు పరిశ్రమను గురించి సమీక్ష జరపవలసి వుంటుందని మాత్రం శ్రీ మాలవీయ అన్నారని శ్రీ వి. బి. రాజు చెప్పారు.

ఈ మొత్తం సమస్యను గురించి విపులీకరిస్తూ తాను త్వరలో ఒక ప్రకటన చేయగలనని శ్రీ మాలవీయ హామీ ఇచ్చారని కూడా శ్రీ రాజు చెప్పారు.

అందుచేత విశాఖపట్నం ఉక్కు కర్మాగారం విషయంలో అపోహ చెందిన ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఈ వివరణ ప్రకటన వచ్చేవరకు వేచివుండాలని శ్రీ రాజు కోరారు.

జయప్రకాశ్ పంజాబ్ పర్యటన వాయిదా

హిస్సార్, అక్టోబరు 6 : సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ పంజాబ్, హర్యానాలో పర్యటన కార్యక్రమాన్ని వాయిదా వేసుకున్నారు.

ఈయన 10 న లూధియానాలోను 12 న హిస్సార్‌లోను బహిరంగ సభలు ప్రసంగించవలసి వున్నది. తీవ్రతర పరిణామాల ఫలితంగా ఈ పర్యటన కార్యక్రమం వాయిదా పడింది.

—:o:—

విద్యామంత్రి పర్యటన

హైదరాబాద్, అక్టోబరు 6 : విద్యా మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణరావు ఈనెల 7 న విమానంలో విజయవాడవచ్చి, ఆ మరునాడు కూచిపూడి, మొవ్వ, అవనిగడ్డ, నిడుబ్రోలు సందర్శిస్తారు. తర్వాత మద్రాసు వెళ్లి 9—10 తేదీలలో ముఖ్యమంత్రితో పాటు అక్కడి కార్యక్రమాలలో పాల్గొంటారు. 11 న తిరుపతి, బనగానపల్లి వెళ్లి 13 ఉదయానికి రాజధానికి తిరిగి వస్తారు.

మంత్రి శ్రీ దేవానందరావు

హైదరాబాద్, అక్టోబరు 6 : యాత్రికుల శాఖామంత్రి డాక్టర్ సిహెచ్. దేవానందరావు 10 వ తేదీన సిద్దిపేట తాలూకా మరవడగ వెళ్లి, రాత్రికి రాజధానికి తిరిగి వస్తారు.

ముందుపల్లెలకి . . .

ఆర్యా, కిరోసిన్ ముందు కరెంటు లేని పల్లెలకి సరఫరా చేసి తరువాతనే పట్నాలకి సరఫరా చెయ్యాలి. ఈ విధానాన్ని అనుసరించి రేషను కార్డులు ఇవ్వాలి.

సి. రాజేశ్వరరావు, రెండవ ఇంటరు, కేంద్, సి.హెచ్. సుదర్శనరావు, వేమవరప్పాడు పోస్టు, కైకలూరు తాలూకా కృ. జి.

మానుకోటలో ఆగాలి

ఆర్యా, 2.10.74 నుండి నడిచే కృష్ణా ఎక్స్‌ప్రెస్ మానుకోటలో ఆగకపోవటం చాలా విచారించవలసిన విషయం

ఎందుకనగా నడుస్తున్న గోల్కొండ ఎక్స్‌ప్రెస్ ప్రయాణికులు ప్రస్తుతం ఆగుతున్న స్టేషన్‌లకన్న ఎక్కువ ప్రయాణికులు మానుకోటలో వున్నారు.

బుకింగ్ కూడా మానుకోట స్టేషన్‌ఎక్కువ కావున రైల్వే అధికారులు ప్రయాణికుల అవసరాలను చూచి కృష్ణా ఎక్స్‌ప్రెస్సును మానుకోటలో నిలపకోరుచున్నాము.

నగర జనసంఘ అధ్యక్షుడు, సా. రాములు (మానుకోట)

పునరావాస కేంద్రానికి తరలించాలి

ఆర్యా, నల్గొండ జిల్లా మిర్యాలగూడ

నగరం వీధులలో కుష్టువ్యాధి గ్రస్తులు సంచరిస్తున్నారు. కుష్టు వ్యాధి నిర్మూలనకు మన ప్రభుత్వము తగిన చర్యలు తీసుకుంటున్నప్పటికి రాష్ట్రంలో పలు నగరాలలో దేవాలయాల దగ్గర ఇంకనూ వీరిని చూస్తుంటాము. ప్రభుత్వం ఇక ఎంతమాత్రం జాప్యం చేయక మిర్యాలగూడ, తదితర నగరాలలోని భిక్షక వృత్తిలో జీవిస్తున్న కుష్టువ్యాధిగ్రస్తులను పునరావాస కేంద్రాలకు తరలించాలని విజ్ఞప్తి చేయుచున్నాను.

బోనాల మోహన్‌రావు, మిర్యాలగూడ నల్గొండ జిల్లా.

కఠిన శిక్షలు

ఆర్యా, కొన్ని సంవత్సరాలనుంచి జరుగుతున్న అరాజకాన్ని, అన్యాయాన్ని ఎదురించి ప్రజాపరిపాలనను ప్రతిష్ఠించే సదుద్దేశ్యంతో కంకణం కట్టుకొని మన ప్రభుత్వం అక్రమ విదేశ రవాణాదారులను, చీకటి వ్యాపారస్థులను, సంఘ విద్రోహులను, మంచి వేర్లతో పాతుకుపోయిన చీడపురుగుల్లాంటి దోపిడీ దొంగలనూ నిర్బంధించి కారాగారాల్లో వేస్తూ శిక్షలను విధిస్తూ ఉండరాదే ప్రజల కందరికీ పర్వదినంగా ప్రమోద భరితంగా పండుగ దినంగా ఉంది. ఇంత హర్షదాయకమైన చర్యలు తీసుకొని సామాన్యుని జీవితం మూడు పూవులూ ఆరు కాయలుగా పుష్పింపజేసి జీవితేచ్ఛ ప్రసాదించడం ప్రభుత్వం గురుతరబాధ్యత. పట్టుబడిన ద్రోహులకూ, దొంగలకూ కఠిన శిక్షలు విధించే విధంగా చట్టాలు శాసనాలు రూపొందించాలి.

కె. అనసూయాదేవి, కె. మురళి మోహన్, 6—9 కోట వీధి, జమ్మలమడుగు, కడప జిల్లా.

ఇంటర్ పుస్తకముల కొరత

ఆర్యా, కాలేజీలు తెరిచి అప్పుడే మూడు నెలలు దాటినవి. అప్పుడే 'క్వార్టర్లీ'' పరీక్షలువచ్చుచున్నవి. కాని ఇంతవరకు ఇంటర్ మీడియట్ ఇంగ్లీషుపుస్తకము రాలేదు. అసలు ఇంకా అచ్చు అవలేదని వూహాగానాలు బయలుదేరుతున్నవి. ఇంటర్ మీడియట్ మొదటి సంవత్సరపు ఇంగ్లీషు పుస్తకము కూడ అచ్చు వేయక పోవుటచే విద్యార్థులు సరిగా పాటములు అర్థము చేసుకొన లేక పోవుచున్నారు. సెక్షన్‌లో 100 మందికి 15 మంది వద్ద తప్ప మిగిలిన వారి ఎవ్వరి దగ్గర ఇంగ్లీషు పుస్తకములు లేవు. పబ్లిక్ పరీక్షలు కూడ 1975 ఏప్రిల్ 8 నుండి జరుగుతాయని తెలిసినది.

సి. వి. మురళికృష్ణ, ఇంటర్, సి. ఇ. సి, కె. టి. ఎస్. కాలేజి, విజయవాడ.

'చిరు చిరు నవ్వుల చినవాడు!'

ఇది చిత్రం పేరు కాదు. అనిల్ ప్రొడక్షన్స్ ఈస్ట్‌మన్ కలర్‌లో ప్రారంభించిన చిత్రం తాలూకు పాట మాత్రమే. ఈచిత్రం షూటింగు అక్టోబరు నాలుగున వాహిని రెండవ ఫ్లోర్‌లో ఆరంభమైంది. ప్రసిద్ధ నిర్మాత బి. నాగిరెడ్డి స్విచ్ ఆన్ చేయగా, విఖ్యాత నటుడు శోభన్ బాబు కొట్టిన తొలి షాటు 'నటరత్న' రామారావుపై దర్శకుడు తాతినేని ప్రకాశరావు చిత్రీకరించారు.

'చిరు చిరు నవ్వుల చినవాడె' పాటను కొసరాజు వ్రాశారు. చంద్రశేఖరావు యీ పాటకోసం 70 వాయిద్యాలను ఉపయోగించారు. పాట బలే పసందుగా వచ్చింది. ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం పాడారు. నాల్గయిదు తారీఖులో యీ పాట చిత్రీకరణ పూర్తయినట్టే. రామారావు చిత్రానికి ఎస్. వెంకటరత్నం ఛాయాగ్రహణం నిర్వహించడం విశేషం. ఈ చిత్రంలో జమున, జయసుధ, రోజారమణి, గుమ్మడి, ప్రభాకర రెడ్డి, మాదాల రవియు సత్యనారాయణ ప్రధాన తారాగణం. ఎమిడిపాటి మాటల రచయిత.

నటరత్న రామారావు ధరిస్తున్న పాత్రలో ప్రత్యేకత వున్నదన్న విజయం ఆయన గెటప్ తెలియచేసింది. ఇప్పటికి 260 చిత్రాలు పూర్తయినాయి. అయినా, ఎప్పటికప్పుడు కొత్తదనంకోసం అరాటపడే మహా నటుడు. గాబట్టే ప్రజలు ఇంతా మెచ్చుకొంటున్నారు.

రాశిఫలం

7-10-1974 సోమవారం

శక సం. 1896 ఆశ్వయుజ మాసం 15

★ మేషం : వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. అనుకూలమైన సమాచారం అందగలదు.

★ వృషభం : విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి.

★ మిథునం : మీ కార్యక్రమాలు బాగుంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. సాటివారిలో గౌరవం లభిస్తుంది.

★ కర్కాటకం : వ్యతిరేకమైన వార్తలను వింటారు. సాహసిక వ్యవహారాల్లో జాగ్రత్త అవసరం.

★ సింహం : వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. మీ ప్రయత్నాలు ఫలించగలవు.

★ కన్య : మీకంటే పెద్దవారు కూడా మీ సహకారాన్ని కోరవలసి వస్తుంది. దైవ కార్యాలు నెరవేరతాయి.

★ తుల : ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

★ వృశ్చికం : వృత్తిలో శ్రమకలుగుతుంది. ఉద్యోగంలో మెప్పుకుంటూ కార్యభారాన్ని వహిస్తారు.

★ ధనుస్సు : వృత్తిలో ప్రయోజనం గల సంభాషణలను జరుపగలరు. కుటుంబ సంతోషం లభిస్తుంది.

★ మకరం : మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. కోర్టు వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది.

★ కుంభం : సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు.

★ మీనం : ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది.

— మహేష్

మాడూరి సమస్య

తడుకుపేట సమస్య

(10రూ.లు బహుమతిపొందినలేఖ)

తడుకుపేటలో విద్యుత్ కొరతగావుంది. ఇతర ప్రాంతాలనుంచి విద్యుత్ తెచ్చుకుంటే అధికారులు పట్టించుకుంటున్నారు— పరిసరాల్లో ప్రాంతం కనుక పట్టుకున్నా మంచిదాలు.

హో. ప్రేమానందమ్మ, 19—1, బజారు వీధి, తడుకుపేట పోస్టు, వటూరు మండలం, పుత్తూరు తాలూకా, చిత్తూరుజిల్లా.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
నోటిఫికేషన్
1973 సంవత్సరంలో నిర్మింపబడిన చిత్రములకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవార్డులు మంజూరుచేయుటకు ఎంట్రీలు కోరబడ చున్నవి

తెలుగుసంవత్సరము ప్రతి సంవత్సరము ఫీచర్ ఫిలింస్, డాకుమెంటరీ ఫిలింస్, పిల్లల ఫిలింస్ మరియు విద్యావిషయక ఫిలింస్ అను వర్గములందు తయారు అగు చిత్రములలో ఉత్తమ చిత్రములకు ఆంధ్రప్రదేశ్ స్టేటు అవార్డులు మంజూరు చేయు విషయమై గల నిబంధనల ననుసరించి, 1973 నందు నిర్మింపబడిన ఉత్తమచిత్రములను ఎన్నుకొనుటకునాను,ఎంట్రీ లకై దరఖాస్తులు కోరబడుచున్నవి. ఈ ఎంట్రీల దరఖాస్తులు, డైరెక్టర్ ఆఫ్ ఇన్‌ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్సు, మెంబర్ కన్వీనర్, ఏ.పి. స్టేట్ ఫిలింస్ అవార్డ్సుకమిటీ, గృహకల్పు డైరెక్టరేట్—500001 వారికి తేదీ 1974 నవంబరు 15వ తేదీనాడు లేక అంతకు, ముందుగా చేరునట్లు పంపుకొనగోరదనైనది.

నిబంధనల ప్రచారము ఆంధ్రప్రదేశ్‌లో నవీ ఇండియాలో యెక్కడనైనా తీయబడిన ఫీచర్ ఫిలిములు మరియు ఆంధ్రప్రదేశ్‌లో తీయబడిన డాకుమెంటరీలు, విద్యావిషయక, ఫిలిములు మరియు పిల్లల ఫిలిములు అవార్డులు పొందుటకు అర్హతగలవి. దరఖాస్తు నిర్ణీత ఫారములో పంపాలి. తెలుగు ఫీచరు ఫిలిములు దరఖాస్తు ఫారముతో కూడా రు. 100 ల నగదా జతపర్చి పంపవలెను. డాకుమెంటరీ, విద్యావిషయక మరియు పిల్లల ఫిలిములకు యెట్టి ఎంట్రీ ఫీజు నిర్ణయింపబడలేదు.

ఇందు విషయమైన యెట్టి యితర వివరములు కావలసిన వారు, పైని డైరెక్టర్ ఆఫ్ ఇన్‌ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్సు (మెంబర్—కన్వీనర్, ఏపి స్టేట్ అవార్డ్సు ఫార్ ఫిలిం కమిటీ) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, గృహకల్పు, ముకరంజాహి రోడ్, హైదరాబాద్—500001 వారి నుండి పొందవలెను.

తమిళనాడు ప్రభుత్వము
తమిళనాడు సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ లిమిటెడ్, మద్రాస
షార్టు టెండరు నోటీసు

ఆంధ్రప్రదేశ్‌లోగల యీ క్రింది తెలుపబడిన కేంద్రములనుండి నాకి ఏదురుగా తెలుపబడిన ప్రాంతములకు దాదాపు 10,000 టన్నుల బియ్యం రవాణా చేయుటకుగాను తమిళనాడు సివిల్ సప్లయిస్, కార్పొరేషన్ లిమిటెడ్, మద్రాసు వారికొరకు మరియు వారి తరపున సదరు కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టరులచే ట్రాన్సుపోర్టు కాంట్రాక్టర్లనుండి టెండర్లు కోరబడుచున్నవి.

ఆంధ్ర ప్రాంతము నుండి	మద్రాసు ప్రాంతము	రవాణా చేయవలసిన సుమారు పరిమాణం
ఎ. మెదక్	మద్రాసు నగరం.	1000
సిద్దిపేట,		1000
సూర్యాపేట		1000
మిర్యాలగూడా		3000
నెల్లూరు.		3000
బి మెదక్, సిద్దిపేట	సెంట్రల్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ గోడౌన్, హైదరాబాద్.	2000
సి సూర్యాపేట, మిర్యాలగూడ	సెంట్రల్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ గోడౌన్, విజయవాడ.	4000
డి సెంట్రల్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్, హైదరాబాద్.	గూడ్సు షెడ్, హైదరాబాద్ (నాంపల్లి లేక కాచిగూడా)	2000
ఇ సెంట్రల్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ విజయవాడ.	గూడ్సు షెడ్, విజయవాడ.	4000
ఎఫ్ సెంట్రల్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్, నెల్లూరు.	గూడ్సు షెడ్, నెల్లూరు.	3000

గమనిక— పైన తెలుపబడిన పరిమాణములు సుమారుగా తెలియచేయబడినవి. ఇందు విషయములో కోసేపు పరిమాణమునకు హామీ యివ్వబడదు.

టెండర్ సీలువేసిన కవరులో వుంచి సదరు కవరుమీద "ఆంధ్రప్రదేశ్ నుండి బియ్యము రవాణా చేయుటకు టెండరు"— అని వ్రాయవలెను. ఇట్టి కవర్లు మానేజింగ్ డైరెక్టర్, తమిళనాడు సివిల్ సప్లైస్ కార్పొరేషన్ లిమిటెడ్, నెం. 6, మనోన్మణి అమ్మాళ్ రోడ్, మద్రాసు—10., తమిళనాడు, వారికే తేది 10—10—74 సా. 3 గంటల వరకు పోస్టుద్వారాగాని, స్వయముగా గాని, అందుకొనబడును. ఈ టెండరుయొక్క షరతులు మరియు నిబంధనలు యీ క్రింది విధముగా నుండగలవు.

1 టెండరరు, ఒక్కొక్క సెంటరునుండి వాని కెదురుగా తెలుపబడిన ప్రదేశమునకు రవాణా చెయుటకు, మెట్రిక్ టన్ను 1 టికి (బియ్యము యొక్క నికర బరువు) రెటు తెలుపుకొన కోరబడుచున్నారు. ఈ రేటు నందు సదరు బియ్యము. లోడింగు, అన్‌లోడింగ్ మరియు తూకము చార్జీలు యిరువైపులందు ఈ కార్పొరేషన్ వారే భరించెదరు కావున టెండరరు తాము తెలుపుకొను రేట్లయందు ఈ రేట్లను మినహాయింపవలెను టెండరరు తమ టెండరునందు ఎట్టి షరతులైన చేర్చినయెడల అట్టి టెండరు నిరాకరింపబడనెచ్చును.

2 టెండర అదే దినమున సా. 3—30 గం. లకు మేనేజింగ్ డైరెక్టరుచేగాని, లేక వారిచె అధికారము పొందిన మరి యే ఆఫీసరుచేగాని ఆ సమయమునందు హాజరై యున్నటి టెండరర యెదుట తెరువబడును

3 టెండరరు తమ రేటు యందు తాము చెల్లించవలసిన టోల్సు, డ్యూటీలు, మహిమై సెస్సు, అక్ట్రాయి, పన్నులు చేర్చి తెలుపుకొనవలయును. టెండరు తెలుపుమీద అదనముగా ఎట్టి చెల్లింపు చేయబడదు.

4. ఫారములు, టెండరు పెట్టినపుడు టెండరరు తమ ఫారము ప్రాపయిటీ కన్‌సర్న్ లేక పార్ట్‌నర్‌షిప్ కన్‌సర్న్ అని తెలుపుకొనవలెను.

5. అగ్రిమెంటు వ్రాయునపుడు బాంకంటూక్సు క్లీయరెన్సు సర్టిఫికేటు దాఖలుపర్చవలెను.

6. మద్రాసు నగరమునకు రవాణా చేయునపుడు డెలివరీలు మద్రాసునందు గల గోడౌనులందు చేయవలసి యుండును.

7. టెండరు ఆమోదింపబడిన తేదీ లగాయతు 21 రోజులలోగా తెలుపబడిన గమ్య స్థానమునకు స్టాకులను రవాణా చేయవలెను.

8. టెండరరు తమకు గల లారీల సముదాయము వివరములను మరియు తమ ఆదుపులోనికి రాగల యితర అద్దె లారీల సముదాయ వివరములను తెలుపుకొనవలయును.

9. టెండరర్లు తమ లారీలకు అంతర్‌రాష్ట్ర రవాణా పర్మిట్లు పుష్న విషయము తెలుపుకొనవలయును.

10. ప్రతి టెండరులో కూడా ఎర్నెస్టు డిపాజిట్ క్రింద రు. 5000 లు తమిళనాడు సివిల్‌సప్లయిస్ కార్పొరేషన్ లిమిటెడ్ వారికి మద్రాసునందరి ఏ యొక్క షెడ్యూల్డ్ బ్యాంకునందు గాని చెల్లింపబడునట్టి డిమాండ్ డ్రాఫ్టు రూపములో జతపర్చి పంపవలెను. ఇట్టి ఎర్నెస్టు డిపాజిట్ సొమ్ము జతపర్చని టెండర్లు వెంటనే నిరాకరింపబడును. విజయము పొందిన టెండర్లకు ఎర్నెస్టు డిపాజిట్ సొమ్ము టెండర్లు పూర్తి చేయబడిన వెంటనే త్రిప్పి యివ్వబడును.

11. ఎర్నెస్టు డిపాజిట్ సొమ్ము రు. 5000 లు కాకుండ విజయము పొందిన టెండరరు రు. 25000 భద్రపర్చి అయిదు వేల రూపాయలు పూర్తిగా బ్యాంకు గ్యారంటీ సెక్యూరిటీ డిపాజిట్ క్రింద తమ టెండరు అంగీకరింపబడినట్లు ఉత్తరువులు, అందిన తేదీ లగాయతు 3 దినములలోగా చెల్లించి అవసరమైన అగ్రిమెంటు వ్రాసి యివ్వవలయును. ఇట్లు చేయని యెడల ఎర్నెస్టు డిపాజిట్ సొమ్ము పోగొట్టుకొనబడి యుండును.

12. ట్రాన్సుపోర్టు కంట్రాక్టరు టార్పాలిన్సు ఏర్పాటు చేసికొనవలయును. మరియు అరదు లేయుటకు సరక్షితముగా రవాణా చేయుటకు బాధ్యుడు కాగలడు.

13. రవాణా యందు జరుగు కొంత లోపములు లంగీకరింపబడవు. కొంత లోపములు వలన, యుద్ధపరులు 100% తూకము ఆధారముగా నిర్ణయింపబడి కార్పొరేషన్ వారిచే తీర్మానింపబడు రేట్లు సరాసరి రాబట్టుకొనబడును.

14. ఏ టెండరునైనా, ఎట్టి కారణములు తెలుపకుండ పూర్తిగా, లేక పాక్షికముగా నిరాకరించు అధికారమును మరియు పై రవాణా పనులకు ఒకరు లేక అంతకు పైబడిన కంట్రాక్టర్లను నియమించుటకు అధికారమును మే జింగ్ డైరెక్టరు రిజర్వు చేసికొనియున్నారు.

(సం) కె. ఏ. నంబియార్
మేనేజింగ్ డైరెక్టర్.

రామకృష్ణ పరమహంస బోధనల సారం : రక్షణమంత్రి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 6 : ప్రకృతి వైపరీత్యాలు, మానవ కల్పితమైన ఇబ్బందులతో సతమతమవుతున్న నేటి సమాజాన్ని శ్రీ రామకృష్ణ పరమహంస బోధనల సన్మార్గంలో పెట్టి పరిరక్షించగలవని రక్షణ మంత్రి శ్రీ జగజీవన్‌రామ్ ఇవాళ సాయంత్రం ఇక్కడ ఉద్ఘోషించారు.

సికింద్రాబాదులో శ్రీ రామకృష్ణ మఠం భవనాలకు రక్షణమంత్రి శ్రీకారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలో జరిగిన సభకు బేలూరులోని శ్రీ రామకృష్ణ మఠ సహాయ ప్రధాన కార్యదర్శి శ్రీ స్వామి చిదానంద అధ్యక్షత వహించారు. కేంద్ర పారిశ్రామికాభివృద్ధి, వ్యవసాయ శాఖల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఈ సందర్భంలో ప్రచురితమైన ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు.

స్థానిక రామకృష్ణ మఠం అధ్యక్షులు శ్రీ ఎం.సి. సాల్ స్వాగతోపన్యాసంలో ఈ మఠాన్ని అనుబంధ సంస్థగా గుర్తించిన బేలూరులోని ప్రధాన మఠ నిర్వాహకులకు కృతజ్ఞత తెలియజేశారు.

రక్షణమంత్రి శ్రీ జగజీవన్‌రామ్ తమ ప్రసంగం కొనసాగిస్తూ ఈ భవనాలను మానవ సేవకు అంకితం చేస్తున్నామని అన్నారు. శ్రీ రామకృష్ణ పరమహంస బోధనలకు, వేదాలకు శాశ్వత విలువలు ఉన్నాయనీ, సర్వకాల, సర్వావస్థలయందు అవి మానవజాతికి శిరోధార్యాలనీ, రక్షణమంత్రి అభివర్ణించారు. సమాజంలో అందరు సుఖశాంతులతో వర్ధిల్లాలనీ, ఎవరూ దోపిడికి గురి కారాదనీ, అప్పుడు సుఖశాంతులు నెలకొంటాయనీ, ఇదే వేదసారము, భారతీయ సంస్కృతి విశిష్టత అని ఆయన వ్యాఖ్యానించారు.

విజ్ఞాన శాస్త్రము, సాంకేతిక అభివృద్ధి మానవుని మనుగడకు కొంత మేరకు తోడ్పడినప్పటికీ అన్ని సమస్యలను అవి పరిష్కరింపవనీ, ఆధ్యాత్మిక దృక్పథం అలవరచుకోవడం, అనుసరించడం ఎల్ల సుఖశాంతులు లభించగలవనీ ఆయన వివరించారు.

నీతి నియమాలు, ఋజువర్తన ఏనో విశ్వాసానికి దోహదం చేస్తాయనీ, సర్వమత సారం ఒక్కటయినా వక్ర వ్యాఖ్యానాలు విభిన్న మతాల మధ్య సంఘర్షణకు దారి తీస్తున్నాయని శ్రీ జగజీవన్‌రామ్ పేర్కొన్నారు. సహనం, సమాజనం, శాంతియుత విధానం భారతదేశం ప్రపంచానికి చాటిన ఉత్తమ సందేశమని ఆయన అన్నారు.

కేంద్ర మంత్రి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ 50 ఏండ్లుగా శ్రీ రామకృష్ణ మఠంతో తమకు గల సాన్నిహిత్యాన్ని వివరించారు. భారతదేశం తన ఆధ్యాత్మిక అవున్నత్యం వల్లనే ప్రపంచ దేశాలలో గౌరవింపబడుతోందని ఆయన అన్నారు.

రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు, స్వామి రంగనాథానంద్‌జీ ప్రసంగించారు. పలువురు ప్రముఖులు పంపిన సందేశాలను శ్రీ ఎస్. రామకృష్ణన్ చదివారు. కార్యదర్శి శ్రీ బి.వి. గోపాలరావు వందన సమర్పణ చేశారు.

గుడివాడలో 166 మంది జూదరుల అరెస్టు

గుడివాడ, అక్టోబరు 6 : గుడివాడ అసిస్టెంట్ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ బి. ఎం. రామలింగేశ్వరరావు మొన్న సాయంకాలం పోలీసు ఇన్‌స్పెక్టర్ శ్రీ వి. ఎస్. రామమూర్తి గుడివాడ) ఎస్. ఐ. శ్రీ ఎ. సూర్యనారాయణ రెడ్డి (గుడివాడ) ఎస్. ఐ. శ్రీ టి. గోపాలరావు (ముదినేపల్లి) ఎస్. ఐ. శ్రీ ఖాదర్ (కలిదిండి) ఎస్. ఐ. శ్రీ ఇ. సుబ్బారావు (గుడివాడ) సహాయంతో గుడివాడలోని మూడు జూదగృహాలపై దాడిచేసి కోతముక్క ఆడుతున్న 166మందిని అరెస్టు చేశారు. 3685 రూపాయలను వశపరచుకున్నారు. (స్వ. వి)

—:o:—

న్యూఢిల్లీ, అక్టోబరు 6 : డిపాజిట్‌ఇన్సూరెన్సు పథకాన్ని కేంద్ర పాలిత ప్రాంతమైన పుదుచ్చేరికి కూడా ఈ నెల నుంచి వర్తింప జేశారు.

నెల్లూరు మూలస్థానేశ్వర స్వామి ఆలయం హుండీలో పెద్ద మొత్తంలో నగదు

నెల్లూరు, అక్టోబరు 6 : ఇక్కడ మూలపేటలోని మూలస్థానేశ్వరస్వామి దేవాలయంలోని హుండీలను ఈనెల ఒకటవతేదిన దేవాలయ ధర్మకర్తలు నిర్వహణాధికారి, దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ సమక్షంలో తెరచి చూసినప్పుడు వాటిలో ఒకదానిలో 17126.16 రూపాయల నగదు కన్పించింది. ఈ దేవాలయం చరిత్రలో హుండీలలో ఇంత సొమ్ము పుండడం చవే మొదటి సారి. భువనేశ్వరి అమ్మవారి కోవెలలో ఒక హుండీ శివాలయంలో ఒక హుండీ వున్నాయి. ఈ దేవాలయం అతి పురాతన మయింది. అమ్మవారి ఆలయంలోని హుండీలో 89 వంద రూపాయల నోట్లు 80 ఇరవై రూపాయలనోట్లు 570 పది రూపాయలనోట్లు, 112 అయిదు రూపాయలనోట్లు కొంత చిల్లర కన్పించాయి. శివాలయం హుండీలో 231.55 రూపాయలు మాత్రమే వున్నాయి. ఎవరో అజ్ఞాత వ్యక్తి నోట్ల కట్టలను అమ్మవారి కోవెలలోని హుండీలోపడివేసి వుంటాడని భావిస్తున్నారు.

బ్రహ్మోత్సవం సమయంలో కూడా ఇంతపెద్ద మొత్తం హుండీలద్వారా వసూలు కాలేదని ధర్మకర్తలు చెప్పారు. (స్వ.వి.)

మెట్టప్రాంతాలకుకూడా ఆర్థిక సహాయం : ప. గోదావరిజిల్లా పరిషత్ విజ్ఞప్తి

ఏలూరు, అక్టోబరు 6 : పశ్చిమగోదావరి జిల్లాపరిషత్ సర్వసభ్య సమావేశం మొన్న ఇక్కడ శ్రీ అల్లూరి బాపిరాజు అధ్యక్షతన జరిగింది.

జిల్లాలో పోలవరం తాలూకాను ఒక్కదానినే వెనుక బడిన ప్రాంతంగా నిర్ణయించి, ఆ ప్రాంతం అభివృద్ధికి 3.21 లక్షల రూపాయలను కేటాయించారనిఏలూరు చింతలపూడి, తాడేపల్లిగూడెం, కొవ్వూరు, ప్రాంతాలలోను మెట్ట ప్రాంతాలను, కొల్లేటి ప్రాంతాన్ని కూడా వెలుకబడిన ప్రాంతాలుగా నిర్ణయించి ఆర్థిక సహాయాన్ని అందజేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ఒక తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు.

జిల్లాకలెక్టర్ శ్రీ జి. కుమారస్వామి రెడ్డి జిల్లాలో 26037 హరిజన కుటుంబాలకు ఇండ్లస్థలాలు మంజూరు చేయడానికి 1.09 కోట్ల రూపాయల ఖర్చవుతుందని అన్నారు. ఎర్త్మమాన సంవత్సరంలో 764 కుటుంబాలకు 4.96 లక్షల రూపాయల ఖర్చుతో ఇండ్లస్థలాలు యిచ్చామని ఆయన చెప్పారు. తర్వాత జరిగిన చర్చలో శాసన సభ్యుడు శ్రీ ఎ. శ్రీరాములు, పార్లమెంటు సభ్యుడు శ్రీ కె. సూర్యనారాయణ శాసన సభ్యుడు శ్రీ వంకా సత్యనారాయణ పెరవలి, పెదపాడు, మొగల్తూరు సమితి అధ్యక్షులు శ్రీ నిడదవోలు మృత్యుంజయరావు, శ్రీ జి. చినకనయ్య, శ్రీ చేగొండి సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు. తొలుత శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ పరిషత్ సభ్యుడుగా ప్రమాణ స్వీకారం చేశారు.నాల్గవ స్థాయీ సంఘానికి శ్రీమతి తాళ్ళూరిఇందిరాదేవి ఎన్నికయినారు. (స్వ.వి.)

—:o:—

సింగరేణిలో అత్యధికంగా బొగ్గు ఉత్పత్తి

హైదరాబాద్, అక్టోబరు 6 : సింగరేణిగనులలో 1974 సెప్టెంబరులో 5.31 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి అయింది. సింగరేణి గనుల చరిత్రలో ఇంత పెద్ద మొత్తంలో బొగ్గుఉత్పత్తి కావడం ఇదే మొదటిసారి.

గుజరాత్‌లో ఆదాయం పన్ను శాఖ అధికారుల దాడి: పెద్ద మొత్తాల్లో నగదు, ఆభరణాల స్వాధీనం

అహ్మదాబాద్, అక్టోబరు 6 : అహ్మదాబాద్‌లోను, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలోను గల ప్రముఖ హోటళ్లలో భాగస్వాములు చెందిన రెండు బ్యాంకు లాకర్లనుంచి 30 వేల రూపాయిల బంగారుఆభరణాలు, 10 వేల రూపాయిల నగదు స్వాధీనం చేసుకున్నట్టు ఆదాయంపన్నుశాఖ అధికారులు నిన్న చెప్పారు.

భావనగర్, రాజకోట, జమ్నాగర్‌లలో పరిశోధనలు పూర్తి అయినవని, భావనగర్‌లోగల ఒక హోటల్ భాగస్వామి ఇంటి నుంచి45370 రూపాయిలు విలువగల బంగారం ఆభరణాలు, 16189 రూపాయిల నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఆదాయంపన్ను శాఖ ప్రతినిధి ఒకరు చెప్పారు.

నిన్న రాజకోటలోని ఎనిమిదిమంది వైద్యుల ఇళ్లపై కూడా దాడులు చేశారు. ఈ వైద్యుల పేర్లు పైన గల బ్యాంకు లాకర్లు సీలువేశారు. సోమవారం వాటిని సోదా చేస్తారు.

దొంగరవాణాలో సంబంధం కలిగినట్టు ఆరోపించబడుతున్న విద్యుత్ పరికరాలవర్తకుల ఇతిహచంద్రదాన్‌భాయ్‌పటేల్‌ను నిన్న రాత్రి అంతరంగిక భద్రతాచట్టంక్రింద బరోడాలో అరెస్టు చేశారు. కస్టమ్స్, ఆదాయం పన్నుశాఖ, పోలీసు అధికారులు ఈ వర్తకుని ఇంటిని సోదా చేస్తున్నారు.

దొంగరవాణాదారుగా పేర్కొనబడుతున్న బాబూలాల్ అందాలాల్ గాంధి అనే వందాడ్‌ను 72 గంటలలో లొంగిపోవలసిందిగా పోలీసులు హెచ్చరిక చేశారు.

ఇది ఇలా ఉండగా కేరళలోని కోజికోడ్ ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న ప్రముఖదొంగ రవాణాదారు కె. ఎస్. అబ్దుల్లాను చూడడానికి కొందరు వ్యక్తులు ప్రవేశం కల్పించాడన్న ఆరోపణపై ఒక పోలీస్ కానిస్టేబుల్‌ను నిన్న సస్పెండ్ చేశారు.

అయితే వీరిద్వారా ఆసుపత్రిలో గల అబ్దుల్లా పత్రాలేమీ అందజేయబడలేదని అధికారులు అన్నారు. ఆ తర్వాత అబ్దుల్లాను త్రివేంద్రం సెంట్రల్ జైలుకు పంపారు.

అక్టోబర్ 7న సింగరేణి గని కార్మికుల సమ్మె

కొత్తగూడెం, అక్టోబరు 6 : సింగరేణిలోని 45000 మంది బొగ్గుగని కార్మికులు ఈ నెల 7వ తేదీన ఒక రోజు లాంఛన ప్రాయపు సమ్మెచేయనున్నారు.

తాండూరుబొగ్గుగనుల కార్మికుల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎస్. నాగయ్యరెడ్డి నిన్న రుద్రంపూర్ వద్ద తమ సంఘం శాఖ కార్యాలయానికి ప్రారంభోత్సవంచేస్తూ పై విషయాన్ని ప్రకటించారు. (స్వ.వి.)

నందిగామ వద్ద గూడ్సు ప్రమాదం

విజయవాడ, అక్టోబరు 6: నిన్న ఉదయం 7.15 గంటలకు గుంతకల్, గుంటూరు మీటర్‌గేజ్ విభాగంలో కావూరూరు, నందిగామ స్టేషన్‌ల మధ్య ఒక గూడ్సురైలు ప్రమాదానికి లోనయింది. 8 వ్యాగన్లు పట్టాలు తప్పాయి. రైళ్ళ రాకపోకలకు అవరోధం ఏర్పడింది. హుబ్లీ— గుంటూరు, గుంటూరు హుబ్లీ ప్యాసింజర్ రైళ్ళలోని ప్రయాణీకులను ప్రమాద స్థలం వద్ద దించి ఒక రైలులో నుంచి మరో రైలులోనికి ఎక్కించారు. గుంటూరు— గదగ్ ప్యాసింజర్‌ను నందిగామ నుంచి మెమోకు పంపించారు. గదగ్—గుంటూరు ప్యాసింజర్‌ను గుంతకల్ నుంచి మెమోకు పంపించారు.

—:o:—

ఇంటర్‌లో చేరడానికి ఈ నెల 15 వరకు గడువు పొడిగింపు

హైదరాబాదు, అక్టోబరు 6 : జూనియర్ ఇంటర్ తరగతులలో విద్యార్థులను ఈ నెల 15 వరకు చేర్చుకోడానికి రాష్ట్రంలోని అన్ని కళాశాలల ప్రిన్సిపాల్స్‌కు అనుమతించినట్లు ఇంటర్మీడియెట్‌బోర్డు కార్యదర్శి ప్రకటించారు. అదనపు సీట్ల నహా అనుమతించబడిన సీట్ల మేరకు అడ్మిషన్లు జరగాలని ఆయన పేర్కొన్నారు.

అయితే ఇంటర్‌లో యిప్పుడు చేరే విద్యార్థులకు హాజరు విషయంలో ఎలాంటి మినహాయింపులు ఉండబోవని ఆయన స్పష్టం చేశారు.

నందిగామ కళాశాలలో జాతీయ సేవాపథకం

నందిగామ, అక్టోబరు 6 : విద్యార్థులు తమ పరిసరాలను పరిశుభ్రముగా వుంచడంలో శ్రద్ధ వహించాలనీ, ఈ కృషిలో మహాత్ముని ప్రజాసేవను నిరాడంబరతను అనుకరించాలని స్థానిక ఎన్. టి. ఆర్. కళాశాల కమిటీ అధ్యక్షులు శ్రీ అడుసుమిల్లి సూర్యనారాయణరావు సూచించారు.

కళాశాలలో జాతీయ సేవా పథకానికి ప్రారంభోత్సవము సందర్భంగా జరిగిన సభలో ఆయన ప్రసంగించారు.

కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ చాపరాల శ్రీ కృష్ణయ్య అతిథులకు స్వాగతం పలికి,సేవా పథకం విశిష్టతను వివరించారు.

సభకు నందిగామ పంచాయితీ ప్రెసిడెంటు శ్రీ సుంకర సుబ్బారావు అధ్యక్షత వహించారు.

కళాశాల కోశాధికారి శ్రీ కొంకిమళ్ళ వెంకటేశ్వరరావు, కమిటి కార్యదర్శి శ్రీ జయంతి కాకుళయ్య, శ్రీ మిక్కిలినేని సుబ్బారావు శ్రీ గరికిపాటి వెంకటేశ్వర్లు ప్రసంగించారు. శ్రీ పరుచూరి పిచ్చేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

కడపలో కమ్యూనిస్టు నాయకుని నిరాహారదీక్ష

కడప, అక్టోబర్ 6 :పట్టణ ప్రాంతాలలో కుటుంబానికి నెలకు 30 కిలోల బియ్యాన్ని గ్రామీణ ప్రాంతాలలో ఎక్కువ కోటాలో బియ్యాన్ని సరఫరా చేయాలని కోరుతూ ఈనెల 28 న ఇక్కడ నిరాహార దీక్షను ప్రారంభించిన కడపజిల్లా సి. పి. ఐ. ప్రధాన కార్యదర్శి శ్రీ జె. వెంకట్రామిరెడ్డి తన దీక్షను కొనసాగిస్తున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని కడప ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ నిన్న పరిశీలించారు. శ్రీ రెడ్డి కొద్దిగా బరువు తగ్గారు.

సి. పి. ఐ. శాసన సభ్యుడు శ్రీ వేముల పల్లి శ్రీ కృష్ణ ఇక్కడ బహిరంగ సభలో మాట్లాడుతూ సర్కార్ జిల్లాల్లోని వారికి రాష్ట్ర ప్రభుత్వం 30 కిలోల బియ్యాన్ని యిస్తోందని, రాయలసీమ ప్రజలపట్ల విచక్షణ చూపరాదని అన్నారు.

లాల్ బహదూర్ రక్తపరీక్ష నివేదిక

(1 వ పేజీ తరువాయి)

అప్పటి అమెరికా ఉపాధ్యక్షునిగా నిక్సన్ మొదటిసారి మద్రాసు వచ్చినప్పుడు క్రింది తరగతి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగి ఒకరు ఆయనకు స్వాగతం చెప్పడానికి వచ్చినప్పుడు నిక్సన్‌కు బాధ కలిగిందని, 1964 లో రాష్ట్ర గవర్నర్ పదవికి జరిగిన ఎన్నికలో నిక్సన్ వోడిపోయిన తర్వాత భారత్‌వచ్చినప్పుడు, న్యూఢిల్లీవర్గాలవారు ఆయనను దాదాపు ఖాతరు చేయలేదని, కాగా పాకిస్తాన్ వెళ్లినప్పుడు, నిక్సన్‌కు అయూబ్‌ఖాన్ ఎంతో మర్యాద చేశారని చెప్పబడింది.

అయితే పెకింగ్‌లో మైత్రికి నిక్సన్ జరిపిన కృషిలో పాకిస్తాన్ మధ్యవర్తిగా ఉండి తోడ్పడడం, పాకిస్తాన్ వైపు నిక్సన్ మొగ్గడానికి ప్రధాన కారణమని ఈ గ్రంథ రచయిత వ్రాశారు.

1971 లో భారత్‌కు వ్యతిరేకంగా పాకిస్తాన్‌ను నిక్సన్ బలపరచడాన్ని బట్టి, 1972 లో పెకింగ్‌లో జరపబోయే సర్వజన దెబ్బలినకుండా వుండాలన్న నిక్సన్ వాంఛ అభివ్యక్తమవుతున్నదని ఆయన తెలిపారు.

డబ్బు మిగిలించండి

ఇవాళే ఉషా పంకాలు కొనండి

పెద్ద డిస్కౌంట్లు!★

31వ అక్టోబరు కొనండి



ప్రతి నెలా డిస్కౌంట్లు తగ్గుతాయి.
ఆలస్యము చేయవద్దు!
ఇవాళే కొనండి!

★ ఉషా షాపులలోను, అధికారం పొందిన డీలర్ల వద్ద నుండి.

SHRIRAM

Chaitra

కొనండి ఉషా దీనికి మించిన దానిని కొనలేరు!



అక్టోబరు నెలకు సూచనలు!

మీరు, ఒక రూపాయి తమిళనాడు రాఫిల్— అనుకూలమైన వాతావరణం యివన్నీ దేకమైతే మీకు లక్ష రూపాయలు తప్పక వస్తాయి!

తమిళనాడు రాఫిల్ టిక్కెట్లు

మొదటి బహుమతి రు. 1,00,000

మొదటి & రెండవ బహుమతులు గెలుచుకున్న నెంబర్లకు ముందు మరియు వెనుక నెంబర్లకు కన్సోలేషన్ బహుమతులు మరియు అనేక ఆకర్షణీయమైన ఇతర బహుమతులు గలవు.

(ఒక టిక్కెట్టు సిరీస్‌కు)

69 వ డ్రా తేది: 30-10-1974

ఒక టిక్కెట్టు ఖరీదు రు. 1/. మాత్రమే

మెయిల్ ఖర్చు రు. 1

రాబడి రు. 1 లక్ష

జారీచేసినవారు: డైరెక్టర్ ఆఫ్ ఇన్‌ఫర్మేషన్స్ పబ్లిక్ రిలేషన్స్ గవర్నమెంట్ ఆఫ్ తమిళనాడు మద్రాసు-600009

ఉత్తరప్రత్యుత్తరాలన్నీ డైరెక్టర్ ఆఫ్ స్మాల్ సేవింగ్స్(రాఫిల్) మద్రాసు-600002 అను అడ్రసునకు మాత్రమే వ్రాయవలెను.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226.

ఫిల్మ్‌నగర్ ప్రకటన - సవరణ
6—10—74 ప్రకటనలో అప్పులు దొర్లినందుకు చింతిస్తూ, ఏజంట్ల కమీషన్ 25శ బదులు 35% గాను డిపాజిట్ 110 పైకి బదులు 117 పై. (కాపీకొక్కటికి) గాను మనవుకో గోరుతాము.
FILM NAGAR, Vijayawad-3

ప్రకటన

నిజాయితీ నిదురపోయింది.

నిజం. మన జాతి నిజాయితీ నట్టనడివీధిలో నట్టపగలు ఆదమరచి నిదురపోతూంది. ఈ సర్వతంత్ర స్వతంత్ర దేశంలో అంతా స్వేచ్ఛా విహారమే. అవినీతి విన్యాసమే. ఈ ధర్మభూమి నీతి నిజాయితీలకు నిలయం కావాలని మీరు కాంక్షిస్తే నేడే వ్రాయండి. ఉచిత పథకాలు: పి. బి. 1588, సికింద్రాబాద్—500003

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము — అటవీ శాఖ

రీ టెండరు నోటీసు

దిగువ షెడ్యూలులో సూచించిన ఎండు పరకయు పచ్చి పకుపుల మేత నిమిత్తము చేయుటకొరకు విశాఖపట్నం డివిజను జిల్లా అటవీ శాఖాధికారి వారినే సీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి.

షెడ్యూలు

క్ర. సం.	పరకు వివరము	పరిమాణము
1.	N.S.F. పకుపుల మేత లేక తదితరమైన స్టాండర్డు రకములు:	900 కి.గ్రా. / ఒక నెలకు
II.	ఎండుమేత:	
(అ)	తునగమ్పు	60 ,, ,,
(ఆ)	జొన్నలు (మిల్లెట్స్)	15 ,, ,,
(ఇ)	గంటెలు	15 ,, ,,
(ఈ)	బియ్యము	30 ,, ,,
(ఉ)	సెనరపప్పు	2½ ,, ,,
(ఊ)	పైనూరుదాల్	2½ ,, ,,
(ఋ)	వేరుశేనగ / నువ్వుల పిండి అచ్చులు	45 ,, ,,
(ఋ)	ఆవాలు	500 గ్రా. ,,
(ఎ)	కొర్రలు	15 కి.గ్రా. ,,
(ఏ)	కొళ్ళ మేత (పుష్టి లేక పురుగుల పిండి)	15 ,, ,,
III.	పచ్చి మేత:	
(అ)	పచ్చి గడ్డి	50 కి.గ్రా. / రోజుకు
(ఆ)	పచ్చి ఆకులు / రొట్టె	50 ,, ,,
(ఇ)	అరటి పండ్లు / కాయలు	1½ డజన్లు ,,
(ఈ)	పాలు	½ లీటరు ,,
(ఉ)	చేపలు	రు. 1.50 పై. ,,
(ఊ)	గొడ్డు మాంసము (బీఫ్)	2 కేజీలు ,,
(ఋ)	తియ్య బంగాళా దుంపలు	1½ కేజి ,,
(ఋ)	తోటకూర	రూ. 1.25 పై. ,,

1 టెండరు పెట్టదలచినవారు రు. 1500/—లకు ఇ.ఎమ్.డి. కాతాకు ట్రెజరీలో చెల్లించిన చలాను టెండరులతోబాటు జతపర్చవలెను.

2. టెండర్లు నిర్ణీత ఫారములలో మాత్రమే పంపవలయును. టెండరు ఫారము, షెడ్యూలు నిబంధనల వివరము రు. 5—16 పై. (సేల్సుటాక్సులో కలిపి ఈ సొమ్ము తిరిగి వాపసు ఇవ్వబడదు) చెల్లించి జిల్లా ఆటవీ శాఖాధికారి వారి కార్యాలయమునుండి స్వయముగా గాని, పోస్టు ద్వారా గాని పొందవచ్చును.

3 మిగతా వివరములు జిల్లా ఆటవీ శాఖాధికారి కార్యాలయములో ఆఫీసు పనిచేయు రోజులలో ఉ గం 10—30ని. నుండి సాయంత్రం 5—00 ని.ల వరకు తెలిసికొనవచ్చును.

4 టెండరు ఫారములు తే. 10—10—74 నుండి 21—10—74 ది వరకు అమ్మబడును

5 టెండరు తీసుకొను కడపటి తేది 22—10—74 (మ. 12—00).

6 టెండర్లు తెరచు తేది — 22—10—74 (3—00 సాయంత్రం)

7 టెండర్లు తెరచు స్థలం—జిల్లా ఆటవీశాఖాధికారి కార్యాలయం, విశాఖపట్టణం—4

(సం) కే. కేమ్పాల్,
జిల్లా ఆటవీ శాఖాధికారి, విశాఖపట్టణం—4.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పి. డబ్ల్యు. డి., భవన రహదార్ల శాఖ

టెండరు నోటీసు నెం. 17/74 తే.20.9 74

ఈ దిగువ పేర్కొనబడిన పనులకు లంప్సమ్ కాంట్రాక్టు పద్ధతిపై శ్రీ సూపరింటెండింగు ఇంజనీరు, రహదారులు భవనముల శాఖ స్టేటు రోడ్డు సర్కిలు, విశాఖపట్టణం—13 వారిచే సీలువేసిన టెండర్లు ఆహ్వానించబడినవి. మొదటి, రెండవ మూడవ తరగతి కాంట్రాక్టర్ల నుండి మరియు కంపెనీల నుండి కోరబడుచున్నవి. టెండర్లు ది 31—10—74 సాయంత్రము 3 గంటలవరకు తీసుకొనబడును. అదే రోజున గం. 3—30 ని. లకు టెండర్లు తెరవబడును

వరుస నెం.	పని పేరు	టెండరు పత్రము వెల	ధరావత్తు సొమ్ము	పని పూర్తి కాలము	టెండరు పత్రము అమ్మే తేదీ	టెండర్లు స్వీకరించు తేదీ	టెండర్లు తెరచు తేదీ	పూర్తి కాలం
1.	భీమునిపట్నం— వర్కీపట్నంరోడ్డు కి.మీ. 10.20 నుండి 19.00 వరకు బి. టి. రెన్యూవల్ కోట్ మరియు ఇసుకతో సీలు కోట్ చేయుట.	రు. 4605	రు. 3070	విశాఖ పట్నం.7	రు. 51.50			12 మాసములు
2.	వర్కీపట్నం— పాలవరము రోడ్డు కి.మీ. 22.00 నుండి 31.20 వరకు బి. టి. రెన్యూవల్ కోట్ మరియు ఇసుకతో సీలుకోట్ చేయుట.	5700	3800	విశాఖ పట్నం.7	51.50			12 మాసములు
3	విశాఖపట్నం—అనంతగిరి— అరకు రోడ్డు కి.మీ. 88.40 నుండి 94.00 వరకు బి. టి. రెన్యూవల్ కోట్ మరియు ఇసుకతో సీలుకోట్ చేయుట.	2700	1800	విశాఖ పట్నం.7	51.50			12 మాసములు
4.	భీమునిపట్నం— వర్కీపట్నంరోడ్డు కి.మీ. 0.00 నుండి 8.40 వరకు బి.టి.ఇసుకతో సీలుకోట్ చేయుట.	1110	740	విశాఖ పట్నం.7	51.50			6 మాసములు

టెండరు పత్రముల కొరకు దరఖాస్తులను శ్రీ సూపరింటెండింగు ఇంజనీరు, రహదార్లు, భవనముల శాఖ, విశాఖపట్నం—13 వారికి పంపుమని వాటితో పాటు చలాను నిర్ణీతంగా నింపబడిన నెగోషియేషను "882 పి.డబ్ల్యు. అండర్ రిమార్కు" జతపరచి పైన పేర్కొనబడిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారికి జమచేసి దానిలో నమోదు చేయబడిన కాంట్రాక్టర్లు ధర పత్రము నకలు పంపుచు ది. 22—10—74 సాయంత్రము 5.00 గం.ల లోపున చేరునటు పంపవలెను. టెండరు పత్రములు ది. 28—10—74న శ్రీ సూపరింటెండింగు ఇంజనీరు, రహదార్లు భవనముల శాఖ, విశాఖపట్నం—13, వారి నుండి పొందవచ్చును. శ్రీ సూపరింటెండింగు ఇంజనీరు వారు ఏ కారణము చేతనైనను తగిన నిధులు నిరూపించ నవసరము లేకయే తమ ఇష్టమును బట్టి ఏ టెండరునైనను తిరస్కరించుకు అధికారము పొందియున్నారు.

ఎల్. పరిశీలనలోనున్న టెండరు పత్రముల కొరకు జమ చేసిన సొమ్ము వాపసు చేయబడును.

(సం) ఎస్. హనుమంతరావు,
సూపరింటెండింగు ఇంజనీరు,
రహదార్లు, భవనముల శాఖ,
స్టేటు రోడ్డు సర్కిలు, విశాఖపట్నం—13.

ఆసియాలో శాంతికి భారత్ అవిరళ కృషి:

టోక్యో మహాసభలో శ్రీ మురహరి వివరణ

న్యూఢిల్లీ, అక్టోబరు 6 : ప్రాంతీయంగా శాంతి, సహకారాలను పెంపొందించడానికి భారత్ తీవ్రంగా కృషి చేస్తున్నదని, ఇండోనీషియా, శ్రీ లంక, బర్మా, బంగ్లాదేశ్‌లతో సుదుర్భరమైన ఒప్పందాలు ఇందుకు తార్కాణమని రాజ్యసభ ఉపాధ్యక్షుడు శ్రీ జి. మురహరి చెప్పారు.

టోక్యోలో ఈనెల 4 వ తేదీన జరగనున్న పార్లమెంటరీ సంఘం 61 వ మహాసభలో ఆయన ప్రసంగిస్తూ, గత ఏడాదిలో భారత్, బంగ్లాదేశ్, పాకిస్తాన్‌ల మధ్య త్రైపాక్షిక ఒప్పందం కుదిరిందని, ఉపఖండంలో శాంతి సుస్థిరతల సాధనకు ఈ ఒప్పందం తోడ్పడగలదని వివరించారు.

భారత్, పాకిస్తాన్‌ల మధ్య గతనెలలో ప్రారంభమైన ద్వైపాక్షిక చర్చలు ఉపఖండంలో శాంతి సాధనకు దోహదపడగల వనడంలో సందేహం లేదని మురహరి పేర్కొన్నారు.

జిగోస్లావియా దీనిని అణ్యస్త్ర స్పర్ధ రంగా మార్చితే దక్షిణాసియాకు ప్రమాదం కలదని, హిందూమహా సముద్రాన్ని శాంతి మండలంగా చేయడానికి గట్టి కృషి అవసరమని ఆయన నొక్కి చెప్పారు.

భారత్ అణుశక్తి పరిశోధన శాంతి ప్రయోజనాలకు ఉద్దేశించినది మాత్రమేనని శ్రీ మురహరి స్పష్టం చేశారు.

భారతీయ ప్రతినిధులైన శ్రీ వి. పి. సాథే, శ్రీ అంకినీడు ప్రసాదరావులు కూడా ఈ సభలో ప్రసంగించారు.

కృష్ణమీనన్ కాలధర్మం

(1 వ పేజీ తరువాయి)

వహించారు. లండన్‌లోని ఇండియా లీగ్ కార్యాలయాన్ని భారత స్వాతంత్ర్యోద్యమ కార్యాలయంగా మార్చారు.

శ్రీ జవహర్‌లాల్‌నెహ్రూ, శ్రీ కృష్ణ మీనన్‌లు 1938 లో స్పెయిన్‌లో అంతర్యుద్ధ సమయంలో బార్సిలోనాలో కలుసుకున్నారు. అప్పటినుంచి వీరి మధ్య మైత్రి పెరిగింది.

భారత్‌కు స్వాతంత్ర్యం లభించిన తర్వాత శ్రీ కృష్ణమీనన్ నెహ్రూకు సహచరుడుగా భారత ప్రభుత్వ విధానాలను రూపొందించడంలో ప్రముఖ పాత్ర వహించారు.

1967 నుంచి ఈయన ఇండిపెండెంట్‌గా దేశ రాజకీయాలలో తన వంతు పాత్ర నిర్వహించారు.

శ్రీ కృష్ణమీనన్ గొప్ప మేధావి. ఈయన వ్యక్తిత్వం, అభిప్రాయాలు వివాదగ్రస్థంగా వుండేవి. ఏమైనప్పటికీ మన రక్షణ దళాలను ఆధునికం చేయడంలోను అంతర్జాతీయ వేదికల పై భారత్ విధానాలను నొక్కి చెప్పడంలోను శ్రీ మీనన్ చేసిన కృషి భారత చరిత్రలో నిలిచిపోతుంది.

పాటిల్ సంతాపం

బొంబాయి, అక్టోబరు 6 : మహా మేధావి శ్రీ కృష్ణమీనన్ అని సంస్థా కాంగ్రెసు నాయకులు శ్రీ ఎస్.కె. పాటిల్ అభివర్ణించారు. చైనా దురాక్రమణ వరకు నెహ్రూ విదేశ విధానాలపై కృష్ణమీనన్ ప్రభావం ఉండేదన్నారు. తమ సంతాపాన్ని వ్యక్తపరచారు.

ఇ.ఎం.ఎస్. నంబూద్రిపాద్

పాలఘాట్, అక్టోబరు 6 : కృష్ణమీనన్ మృతి భారత్‌కే గాక యావత్ ప్రపంచానికి తీరని లోటు అని మార్క్సిస్టు కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఇ.ఎం.ఎస్. నంబూద్రిపాద్ పేర్కొన్నారు. గొప్ప దేశభక్తుడు. రాజనీతిజ్ఞుడు అని జోహార్లర్పించారు.

కేరళ ప్రభుత్వం శ్రద్ధాంజలి

తిరువేంద్రం, అక్టోబరు 6 : శ్రీ కృష్ణ మీనన్ మృతికి సంతాప సూచకంగా కేరళ రాష్ట్రంలోని ప్రభుత్వ కార్యాలయాలను, విద్యాసంస్థలను రేపు మూసివేస్తారు.

బి. కె. నెహ్రూ విచారం

లండన్, అక్టోబరు 6 : భారత హైకమీషనర్ శ్రీ బి.కె. నెహ్రూ శ్రీ మీనన్ మృతి పట్ల విచారం వ్యక్తపరచారు. మిత్రుని కోల్పోయామన్నారు.

సుఖాడియా

హైదరాబాదు, అక్టోబరు 6 : శ్రీ కృష్ణమీనన్ గొప్ప మేధావి. రాజకీయ ప్రముఖుడు. దేశ విదేశాలలో భారత్‌కు ఎనలేని సేవ చేశారు అని కర్ణాటక గవర్నరు శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా శ్రద్ధాంజలి ఘటించారు.

శ్రీ హనుమంతయ్య

బెంగుళూరు, అక్టోబరు 6 : మాజీ రైల్వే మంత్రి పార్లమెంటు సభ్యుడు శ్రీ కె. హనుమంతయ్య శ్రద్ధాంజలి ఘటిస్తూ శ్రీ కృష్ణ మీనన్ గొప్ప వ్యక్తి అని పేర్కొన్నారు.

శ్రీ టి. ఎ. పాయ్

బెంగుళూరు, అక్టోబరు 6 : శ్రీ కృష్ణ మీనన్ ప్రముఖ భారత స్వాతంత్ర్య సమర యోధుడని భారీ పరిశ్రమల కేంద్ర మంత్రి శ్రీ టి.ఎ. పాయ్ శ్రద్ధాంజలి ఘటించారు. దేశం కోసం యావజ్జీవితాన్ని త్యాగం చేసిన వ్యక్తి అని అన్నారు.

చౌక్కారావు శ్రద్ధాంజలి

హైదరాబాద్, అక్టోబరు 6 : రాష్ట్ర వ్యవసాయ, రవాణాశాఖల మంత్రి శ్రీ బి. చౌక్కారావు, స్పీకరు శ్రీ వి. కె. కృష్ణమాచారి శ్రద్ధాంజలిఘటిస్తూ, భారత దేశం విదేశాంగ విధానాన్ని రూపొందించడంలో ఆయన నిర్వహించిన కీలకమైన పాత్రను కొనియాడారు.

సాధు సుబ్రహ్మణ్యం స్మారక సంస్థ ఏర్పాటు:

ప్రముఖుల సూచన

గుడివాడ, అక్టోబరు 6 : శ్రీ సాధు సుబ్రహ్మణ్యం (మాజీ శాసన సభ్యులు) సంస్మరణ సభ ఈనెల 2 వ తేదీ గాంధి జయంతినాడు కొమరవోలు గాంధి ఆశ్రమంలో జరిగింది. గ్రామ స్వరాజ్య పీఠం కార్యదర్శి శ్రీ ఉప్పులూరి రామశాస్త్రి అధ్యక్షత వహించారు.

శ్రీ సాధు సుబ్రహ్మణ్యం ఆయన కుటుంబ సభ్యులు స్వాతంత్ర్య సమరం లోను సర్వోదయ, భూదాన, గ్రామ స్వరాజ్య ఉద్యమాలలోను నిస్వార్థ సేవ చేశారని శ్రీ దుగ్గిరాల త్రివిక్రమరావు, డాక్టర్ త్రిపురనేని వెంకటేశ్వరరావు జోహార్లు అర్పించారు. హరిజనులలో సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేసిన సుబ్రహ్మణ్యంగారి సంఘ సేవను శ్రీ పాట్కూరి శ్రీమన్నారాయణ కీర్తించారు. తెలంగాణాలో మద్య నిషేధంకోసం శ్రీ సుబ్రహ్మణ్యం ఎనలేని సేవ చేశారని శ్రీ చందాని కృష్ణారావు పేర్కొన్నారు.

శ్రీ సుబ్రహ్మణ్యం సేవలకు జోహార్లు అర్పిస్తూ శ్రీమతి వల్లభనేని సీతామహాలక్ష్మమ్మ, శ్రీ అప్పే అంజయ్య, శ్రీ తంగిరాల వీరరాఘవరావు ప్రభృతులు ప్రసంగించారు.

విద్యామంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు మాట్లాడుతూ శ్రీ సుబ్రహ్మణ్యం స్మారక చిహ్నంగా ఆశ్రమంలో పేద ప్రజల కోసం ఒక సంస్థను ఆశ్రమ నిర్వాహకులు ఏర్పాటు చేయాలని, ఇందుకు ప్రభుత్వ సహకారం వుంటుందని తెలిపారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ రేవాల బుచ్చి రామశ్రేష్ఠి, పార్లమెంటు సభ్యులు శ్రీ పగాగంటి ఆంజినేయులు, జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు తమ ప్రసంగంలో శ్రీ సుబ్రహ్మణ్యం స్మారకార్థం ఏదయినా సంస్థను స్థాపించితే తమ సహకారం వుండగలదని వాగ్దానం చేశారు.

శ్రీ కాట్రగడ్డ మధుసూదనరావు సంతాప తీర్మానం ప్రతిపాదించగా శ్రీ వల్లభనేని రామబ్రహ్మం బలపరిచారు. గ్రామ స్వరాజ్య పీఠం అధ్యక్షులుగా శ్రీ ఉప్పులూరి రామశాస్త్రిని నియమించాలని కోరుతూ శ్రీ ఆలూరు లక్ష్మీనారాయణ ప్రతిపాదించిన తీర్మానాన్ని శ్రీ ఎర్నేని సూర్యనారాయణ బలపరిచారు. పై రెండు తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించబడినాయి.

మద్రాసు స్టుడియోలలో కార్మిక అశాంతి:

శ్రీ నాగిరెడ్డి వివరణ

మద్రాసు, అక్టోబరు 6 : కార్మిక అశాంతి కారణంగా దక్షిణాదిన ఫిలిం పరిశ్రమ ప్రస్తుతం సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నదని మద్రాసునగర ఫిలిం స్టూడియోల సంఘ అధ్యక్షుడు శ్రీ బి. నాగిరెడ్డి నేడిక్కడ పేర్కొన్నారు.

పరిశ్రమలోగల 200 మంది టెక్నీషియన్లకు వారు వారుచేసే పనులననుసరించి యూనియన్లు ఏర్పాటు కావడం ఒవర్ టైం పనిచేయడానికి నిరాకరించడం, గైర్ హాజరు పద్ధతి, నిబంధనల మేరకు పనివంటి విధానాలవల్ల పరిశ్రమలో సమస్యలు తలయెత్తాయన్నారు. ఈ పరిస్థితి కొనసాగితే 17 స్టూడియోలలో చాలా వరకు మూత పడవచ్చునన్నారు. మూడు స్టూడియోలు యిప్పటికే మూసివున్నాయని పత్రికా విలేఖరుల గోష్ఠిలో శ్రీ నాగిరెడ్డి చెప్పారు.

పనివారి సమస్యా సభ్యులు నిబంధనలమేరకు పని విధానాన్ని ప్రారంభించారన్నారు. అయితే వారు పనిచేస్తున్న స్టుడియోలవారు దక్షిణ భారత సినిమా పనివారి సంఘంతో ఒప్పందాలు కుదుర్చుకున్నాయని చెప్పారు.

వర్గాలవారీ సంఘాలు కోరే కోరికలు పరిశ్రమ తీర్చగల స్థితిలో లేదన్నారు.

ప్రస్తుతం యిబ్బందులవల్ల దాదాపు 300 చిత్రాల ప్రాడక్షను ఆలస్యమవుతున్నదని కొద్దిమంది యితర రాష్ట్రాలకు వెడుతున్నారని ఆయన అన్నారు.

అక్టోబరు 8న కాలేజీ అధ్యాపకుల నిరసన దినం

విజయవాడ, అక్టోబరు 6 : యు. జి.సి. కొత్త స్కేళ్ళను అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విపరీతమైన జాప్యం చేస్తున్నందుకు నిరసనగా, అఖిలభారత విశ్వవిద్యాలయాల కళాశాలల అధ్యాపకుల సమాన్య ఇచ్చిన పిలుపును పురస్కరించుకుని అక్టోబరు 8 వ తేదీన అధ్యాపకులు నిరసనదినం పాటించి, నల్లబ్యాడ్జీలు ధరించాలనీ, సభలు జరుపుకోవాలనీ నేడు ఇక్కడ సమావేశమైన అనుబంధ కళాశాలల అధ్యాపకుల సంఘం (ఆంధ్ర) కేంద్రసమితి తీర్మానించింది.

సమావేశానికి శ్రీ జి. పి. రామేశం అధ్యక్షత వహించారు.

రాష్ట్రంలోని కళాశాలల అధ్యాపకుల సంఘాలన్నిటితోనూ ఒక సమాఖ్యను ఏర్పాటు చేసుకోవాలని సమావేశం నిశ్చయించింది. విద్యార్థులు ఉన్న ట్యూటర్లు డిమాన్‌స్ట్రేటర్లనందరినీ లెక్చరర్ల కేడర్‌లోకి తీసుకోవాలనీ, జూనియర్ లెక్చరర్ల కేడర్‌ను రద్దు చేయాలనీ ప్రభుత్వాన్ని కోరింది.

శాసనసభ వచ్చే సమావేశంలో చర్చకు రానున్న విద్యాబిల్లు పరిశీలనకై ప్రాంతీయ సమావేశాలను ఏర్పాటు చేయాలని కూడా సమావేశం తీర్మానించింది.

సుబ్రహ్మణ్యం ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

పరిస్థితులలో అంతకుమించి ఇవ్వడానికి లేదన్నారు. బస్తాకు 74 రూపాయలు గాక, 85 రూపాయలు పెట్టినట్లయితే జీవన వ్యయ సూచి పెరగడం వలన పంచ కోట్ల రూపాయలు అదనపు ఆదిక ధరల భత్యం యివ్వవలసి ఉంటుందని అయిన అన్నారు.

ఆహార పరిస్థితి క్లిష్టంగా ఉన్నదనే టటువంటి భావంవల్ల, అనవసరపని మీంచి సెల్వలు చేస్తున్నందువల్ల, పరిస్థితి కొంత కష్టంగా ఉన్నట్లు కనిపిస్తుందనీ, అయినా ఈ ఇబ్బందిని దాటగలమనే ఆశను అయిన వ్యక్తపరచారు. అవసరమైనంతవరకు, నీళ్లైనంత వరకు విదేశాల నుంచి కూడా ఆహారధాన్యాలను దిగుమతి చేయించగలమన్నారు.

శ్రీ సుబ్రహ్మణ్యం ఇవాళ మద్రాసు నుంచి హైదరాబాద్‌కు వచ్చారు. దిగంసేట లోని రామకృష్ణ మఠంలో బసచేస్తున్నారు. 50 ఏళ్లుగా తమకు రామకృష్ణ మఠముతో సంబంధం ఉన్నదనీ, తమకు సన్నిహితులైన వారు ఆ మఠంలో చేరిపోయారనీ ఆయన చెప్పారు.

శ్రీ సుబ్రహ్మణ్యం ఇవాళ ముఖ్యమంత్రి శ్రీ బంగారప్ప, సంగమేశ్వరస్వామి దేవాలయమును, ఆహార శుద్ధి పరిశ్రమ, కేంద్ర ప్రభుత్వ పరిశ్రమ విషయాలను గురించి మాట్లాడారు.

కనుమూరు సహకార పరపతి సంఘం

పామర్రు, అక్టోబరు 6 : కృష్ణాజిల్లా కనుమూరులోని శ్రీ వేణుగోపాలస్వామి సహకార పరపతి సంఘం ఎన్నికలు యిటీవల జరిగాయి. ఎన్నికల సందర్భంగా జరిగిన సభకు శ్రీ యలమంచిలి దేవేంద్రరావు అధ్యక్షత వహించారు. ఈ సంఘ కార్యవర్గం ఎన్నికయింది. శ్రీ యలమంచిలి మోహనరావు అధ్యక్షులు, శ్రీ దొడ్డపనేని గోపాలరావు కార్యదర్శి, శ్రీ యార్లగడ్డ నారాయణరావు ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయారు. డి.సి.సి. బ్యాంకు ప్రతినిధిగా శ్రీ బొందలపాటి శీతారామకృష్ణారావు ఎన్నికయారు.

ఒంగోలు, అక్టోబరు 6: ఒంగోలు సి. ఐ. డి. ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎస్. గోపాలరావు

నిన్న పుచ్చకాయల తిరునాళ్లలో ఒక వ్యక్తిని అరెస్టు చేసి 'హాట్' వరుసలో గల 100 రూపాయల నోట్లను అయిదింటిని పట్టుకున్నారు. ఇవి దొంగ నోట్లుగా భావించబడుతోంది. సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎ. రాధ దర్యాప్తు చేస్తున్నారు. (స్వ.వి)

రు 2న్నర కోట్లతో ఈ ఏడాది 60 మంచినీటి పథకాలు

("స్వకీయ విలేఖరి")

గన్నవరం, అక్టోబరు 6 : రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు గతనెల 4 న ఇక్కడ వాగ్దానం చేసిన మంచినీటి సరఫరా పథకం మంజూరు నిమిత్తం పరిశీలనకై నేటి సాయంత్రం చీఫ్ ఇంజనీర్ శ్రీ ఎస్. రామచంద్రరావు, సిబ్బంది ఇక్కడకు వచ్చారు.

రాష్ట్రంలో 174 మంచినీటి పథకాలకు రు. 6.5 కోట్లు మంజూరైనదని, ఎస్. సి. సి. 50 శాతం అప్పుగా యిస్తుందని, వీటిలో 110 పథకాలకు మాత్రమే అనుమతి యివ్వడం జరిగిందని, శ్రీ రామచంద్రరావు చెప్పారు.

మిగతా 64 పథకాలకు కూడా అనుమతి ఇవ్వాలని పంచాయితీరాజ్య మంత్రి శ్రీ లుకలాపు లక్ష్మణదాస్‌ను కోరినట్లు తెలుస్తున్నది. ఈ ఏడాది రు. 2.5 కోట్లు మాత్రం యిచ్చారని, 60 పథకాలను పూర్తి చేయాలనే సంకల్పంతో వున్నామని శ్రీ రామచంద్రరావు చెప్పారు.

రు. 9 లక్షలతో గన్నవరంలో పథకం

స్థానికంగా మంచినీటి సరఫరా పథకానికై రు. 9,00,000 ఖర్చు అంచనాలను గత నెల 21వ తేదీన ప్రభుత్వానికి పంపామని, దానికి ఏడాదికి రు. 40,000 నిర్వహణ క్రింద వ్యయం అవుతుందని చీఫ్ ఇంజినీర్ చెప్పారు.

రాష్ట్రంలో మొత్తం 46 రిగ్గులు డిపార్ట్‌మెంట్‌కు వున్నాయని, ఇప్పటికి 10,000బోర్లు వేశామని, పశ్చిమగోదావరి జిల్లా మినహా, మిగతా చోట్ల రిగ్గులు పని చేస్తున్నాయని ఆయన అన్నారు.

స్థానిక "కోనాయ్" చెరువును వారు సందర్శించారు. సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ ఉప్పులూరు రాధాకృష్ణమూర్తి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ బి. వీరభద్రరావు, అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీ జి. శివరామయ్య, సర్పంచ్ శ్రీ జాస్తి వెంకటేశ్వరరావు ఆయన వెంటవున్నారు.

న్యూఢిల్లీ, అక్టోబరు 6 : గబర్ రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీ బొంగో తన సతీమణితో సహా నాలుగు రోజులపాటు పర్యటనకుగాను ఈనెల 12న ఇక్కడికి వస్తున్నారు.

శాస్త్ర, విద్యా వ్యవహారాల ప్రదర్శన: ఈనెల 11న తిరుపతిలో ప్రారంభం

చిత్తూరు, అక్టోబరు 6 : ఈనెల 7 వ తేదీనుంచి 11 వ తేదీవరకు తిరుపతి పద్మావతీ బాలికోన్నత పాఠశాలలో జరుగనున్న ఆంధ్రప్రదేశ్ శాస్త్రీయ, విద్యా వ్యవహారాల ప్రదర్శన ఈనెల 11 వ తేదీకి వాయిదా పడిందని చిత్తూరుజిల్లా విద్యాధికారి, ప్రదర్శన నిర్వాహక సంఘం కార్యదర్శి, కోశాధికారి శ్రీ ఎం. వి. వెంకటరెడ్డి ప్రకటించారు.

ఈ ప్రదర్శన ఇప్పుడు 11 వ తేదీనుంచి 15 వ తేదీవరకు జరుగుతుంది. విద్యామంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు 11 వ తేదీ ఉదయం 11 గంటలకు ఈ ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేస్తారు.

విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ వి. రామచంద్రన్ 15 వ తేదీన ముగింపు ఉపన్యాసం చేస్తారు. (స్వ.వి.)

భూసంస్కరణల స్పెషల్ ఆఫీసరు

హైదరాబాదు, అక్టోబరు 6 : శ్రీ కె. హోబయ్య, నెల్లూరు జిల్లాకలెక్టరును గరిష్ట భూకమతాలకు స్పెషల్ ఆఫీసరుగా రివెన్యూ బోర్డులో నియమితులయ్యారు. శ్రీ ఎం. వీ. ఎస్. ప్రసాదరావు, గూనికలు కొలతల కంట్రోలర్ నెల్లూరు జిల్లాకలెక్టరుగా శ్రీ హోబయ్య స్థానే నియమితులయ్యారు.

గోవాలో దలాల్ లొంగుబాటు

పనాజి, అక్టోబరు 6 : శశికాంత్‌దలాల్ మార్గోర్ పోలీసులకు లొంగిపోయారు. ఆయనపై అరెస్టు వారంటు ఉంది. ఆయన దొంగవాటుగా సరుకుల చేరవేసే వ్యాపారం చేస్తున్నాడని చెబుతున్నారు.

గోవాలో అంతరంగిక భద్రతా చట్టం కింద అరెస్టు కావలసిన అక్రమ వ్యాపారులు తొమ్మిదిమందిలో ఈయన ఒకరు.

మంత్రి శ్రీ ఇబ్రహీంఅలీ

హైదరాబాద్, అక్టోబరు 6 : ఆటవీ శాఖామంత్రి శ్రీ మహమ్మద్ ఇబ్రహీం అలీ అన్సారీ ఈనెల 7 న మహబూబ్‌నగర్ వెళ్లి 9 వ తేదీకి తిరిగి వస్తారు.

కృతజ్ఞతా అభివందనాలు

నేను పశ్చిమ గోదావరి జిల్లా రైస్ మిల్లర్సు అసోసియేషను ఉపాధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భములో నాకు శుభాకాంక్షలుతెలియజేసిన సోదర రైస్ మిల్లర్లకు శ్రేయోభిలాషులైన మిత్రులు, పెద్దలకు యిందుమూలముగా నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియచేయుచున్నాను.

ఇటు భవదీయుడు
గాదంశెట్టి వెంకట చలపతిరావు,
ప్రెసిడెంటు, ఏలూరు రైస్ మిల్లర్సు అసోసియేషన్ మరియు
వైస్ ప్రెసిడెంట్,
పశ్చిమ గోదావరి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్

బీహార్ నాయకత్వం: డి. ఎస్. శర్మ ప్రకటన

(1వ పేజీ తరువాయి)

ఫార్వర్డ్‌బ్లాక్ పూర్తి మద్దతు ప్రకటించింది.

గవర్నర్ మంత్రివర్గంరాజీనామా చేయాలని, శాసన సభను రద్దుచేయాలని ఈ పార్టీ కోరింది.

సి. పి. ఐ. ప్రకటన

బీహారు బంద్ సందర్భంగా జయప్రకాశ్ నారాయణకు దాపరికమనడానికే ప్రభుత్వం నిశ్చయించుకున్నట్లు కనబడుతున్నదని, పరిపాలన నిర్వహణలో పూర్తిగా విఫలమైనగవర్నర్ మంత్రివర్గం నైతికంగాలని బీహారురాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ నిన్న ఒక ప్రకటనలో తెలియజేసింది.

బంద్ పిలుపును కార్మికులు, వ్యవసాయదారులు పాటించలేదని, దుకాణదారులు, పెద్దవర్తకులు, న్యాయవాదులు, ప్రభుత్వోద్యోగులు, ముఖ్యంగా ఉన్నతాధికారులు బంద్‌ను పాటించారని ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

బహుమతి గెలవడానికి 18,534 అవకాశాలు!

భాగ్యలక్ష్మి
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వలాటరీ

దసరా బంపర్ రు.16,30,000 18,534 బహుమతులలో

అన్నీ సీరీసులకు చేర్చి
బంపర్ బహుమతి: రు. 5,00,000
లేక ట్రాక్టర్/లేత్‌మిషిన్/కారు మరియు మిగిలిన డబ్బు.
ప్రత్యేక బహుమతి: రు. 50,000

ప్రతి సీరీసుకు
మొదటి బహుమతి ఒకటి రు. 10,000
రెండవ బహుమతులు 30. ఒక్కొక్కటి రు.1000
మూడవ బహుమతులు 180. ఒక్కొక్కటి రు.116
లేక ట్రాన్‌సిస్టర్/వ్యవసాయపు పనిముట్టు
నాల్గవ బహుమతులు 4000. ఒక్కొక్కటి రు 50
ఇవేగాక, కన్సోలేషన్ బహుమతులు నిత్యావసర వస్తురూపంలో యివ్వబడును

మొదటి డ్రా: 1974 అక్టోబరు 27 న
టికెట్ ఖరీదు రు. 1/-

నేడే టికెట్లు కొనండి
బహుమతులు మీకు రావచ్చునేమో!

బహుమతులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే గ్యారంటీ